


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 26-11-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 67 పేజీలు : 8 వెల : 1 రూపాయి

బలమైన భారత్ కోసం

## బీజేపీ పనిచేస్తోంది



ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ తపన

ప్రధాని నరేంద్ర మోదీ

రాంచీ : అయోధ్య, 370 ఆర్టికల్ రద్దు లాంటి కీలక అంశాలను కాంగ్రెస్ పెండింగ్‌లో ఉంచిందని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ఇంతటి కీలకమైన సమస్యలను 70 ఏళ్లుగా నాన్చుతూ వచ్చిందని మండిపడ్డారు. జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ... కీలకమైన అంశాలకు పరిష్కారం చూపకుండా నాన్చే అలవాటు కాంగ్రెస్ పార్టీదని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల తరువాయి 2లో..

ఏపని చేసినా దీర్ఘకాలిక

# మన్నిక ఉండాలి

- బ్యూటిఫికేషన్ పెరిగే విధంగా ఆర్కిటెక్చర్ ఉండాలి
- ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్‌పై సీఎం జగన్ సమీక్ష
- విశాఖలో లుంబినీపార్క్ అభివృద్ధిపై సమాలోచనలు
- టూరిజం ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



అమరావతి : ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, బ్యూటిఫికేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు టూరిజం ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వైఎస్సార్ మెమోరియల్ గార్డెన్, గండి టెంపుల్ కాంప్లెక్స్, ఐఐటీ క్యాంపస్, ఎకో పార్క్, జంగిల్ సఫారీ, పీకాక్ బ్రీడింగ్ సెంటర్ ఎస్టిమేషన్ వివరాలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. బ్యూటిఫికేషన్ పెరిగే విధంగా ఆర్కిటెక్చర్ ఉండాలని అధికారులకు సూచించారు. ఏ పని చేసినా దీర్ఘకాలికంగా మన్నికతో పాటు ప్రాజెక్టు ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించాలని చెప్పారు. తరువాయి 2లో..

## అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నమెంట్‌కు సహకరించాలి

తెలంగాణ మంత్రి కేటీఆర్‌తో కపిల్ దేవ్ భేటి

హైదరాబాద్ : తెలంగాణ మంత్రి కేటీఆర్ తో టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ సోమవారం భేటి అయ్యారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కేటీఆర్ ను కపిల్ దేవ్ కలిశారు. డిసెంబర్ లో హైదరాబాద్ లో జరగనున్న అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నమెంట్ కు సహకరిం చాలని కపిల్ దేవ్ ఈ సందర్భంగా మంత్రిని కోరారు. తప్పకుండా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి కేటీఆర్ కపిల్ దేవ్‌కు హామీ నిచ్చారు.





## మరో ముందడుగు

- ఎవరైనా లంచం అడిగితే ఫిర్యాదుచేయండి
- 14400 సిటిజెన్ హెల్ప్‌లైన్ కాల్ సెంటర్ ప్రారంభం

తాడేపల్లి : అవినీతి నిర్మూలనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ముందడుగు వేశారు. అవినీతిపై ఫిర్యాదు స్వీకరించేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో 14400 సిటిజెన్ హెల్ప్‌లైన్ కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం సీఎం జగన్ నేరుగా కాల్ సెంటర్‌కి ఫోన్ చేసి పనితీరు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరైనా లంచం అడిగితే వెంటనే 14400కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తరువాయి 2లో..

## విశాఖ ఖ్యాతిని ప్రజ్వలింపజేసేలా విశాఖ ఉత్సవ్



- ఆర్కేబీచ్‌లో ప్రధాన వేదిక, కల్చరల్ షో
- సెంట్రల్ పార్క్‌లో ఫ్లవర్ షో ఏర్పాటు
- డిసెంబర్ 28, 29లలో ఉత్సవ్ నిర్వహణ
- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖ సిటీ : డిసెంబర్ 28, 29 తేదీలలో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఆయన విశాఖ ఉత్సవ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఉత్సవ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. విశాఖ నగరానికి, జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, భారతదేశానికి ముంబై తరువాయి 2లో..

## ఆర్టీసీ సమ్మెపై జేఏసీ వెనకడుగు

ఆర్టీసీ కార్మికులు ఓడిపోలేదు.. ప్రభుత్వం గెలువలేదు..

ఆర్టీసీ జేఏసీ నాయకులు అశ్వత్థామరెడ్డి



హైదరాబాద్ : 52 రోజులుగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. నేటి నుంచి కార్మికులందరూ డ్యూటీలకు హాజరుకావాలని ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి పిలుపు తరువాయి 2లో..




## 'మహా' పీఠంపై ఫడ్నవీస్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌పై తొలి సంతకం



ముంబయి : మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన ఫడ్నవీస్.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌పై తొలి సంతకం చేశారు. అనంతరం ఆ చెక్‌ను కుసుం వెంగుర్‌లేకర్‌కు అందజేశారు ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేశారు. అయితే మహారాష్ట్ర రాజకీయాలు సుప్రీంకోర్టుకు చేరాయి. ఫడ్నవీస్ ప్రభుత్వం బలనిరూపణ చేసుకునేందుకు గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ఈ నెల 30 వరకు గడువు ఇచ్చారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. 24 గంటల్లో బలాన్ని నిరూపించుకోవాలని ఆదేశించింది. మొత్తానికి మహారాష్ట్ర రాజకీయాలపై తరువాయి 2లో..

రాజధాని పేరుతో

## రైతులను ముంచారు

- అక్కడ నాలుగు భవంతులు తప్ప ఏమీ లేవు
- మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి : గత ఐదేళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు రాజధాని పేరుతో నాలుగు బిల్డింగ్‌లు తప్ప ఇంకేమీ కట్టలేదని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. రాజధాని పేరుతో రైతులను ముంచారని, అందుకే ఆయన్ను ఇంట్లో కూర్చొపెట్టారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు రాజధానిలో తిరుగుతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏం చేశారని రాజధానిలో తిరగడానికి వెళున్నారని ప్రశ్నించారు.

రాజధానిలో నాలుగు బిల్డింగ్‌లని 57శాతం నుంచి 90శాతం వరకు కట్టారని, అంతకంటే ఎక్కువ కట్టింది ఒక్కటి కూడా రాజధానిలో లేదన్నారు. రాజధాని పేరుతో రైతులను నిలువునా ముంచారని మండిపడ్డారు. చంద్రబాబు హయంలో మోసపోయిన రైతులను కచ్చితంగా ఆదుకుంటామని చెప్పారు. ఎంత మందికి ప్లాట్లు ఇవ్వాలో, ఎలా ఇవ్వాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేశారని తెలిపారు.

### మాతృ భాషకు వ్యతిరేకం కాదు

మాతృ భాషకు తమ ప్రభుత్వం తరువాయి 2లో..

# స్పందనలో జోన్-1 కు 16 వినతులు



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ జివిఎంసి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా 16 వినతులు అందాయని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు వాటిలో ఇంజనీరింగ్ కు ఐదు, టౌన్ ప్లానింగ్ కు నాలుగు, యుజిడి కు రెండు, ఎఎమ్ హెచ్ ఒ కు రెండు, రెవిన్యూ కు ఒకటి, పబ్లిక్ హెల్త్ కి ఒకటి, ఎలక్ట్రికల్ విభాగానికి ఒకటి చొప్పున వొచ్చాయన్నారు, సంబందిత విభాగాల అధికారులకు పంపించి చర్యలు తీసుకోనున్నట్లు జోనల్ కమీషనర్ తెలిపారు, ఈకార్యక్రమంలో ఎసిపి హరిదాసు, టిపిఒ రఘునాథ రావు, ఇఇ నరసింహరావు, ఎఇ భరణి కుమార్, వాటర్, ఎలక్ట్రికల్ విభాగాల ఎఇలు,తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




మధురవాడ, మధురవాడ జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద పలు రహదారులు, ట్రాఫిక్, కాలుష్యం, కాలి బాటల వంటి సమస్యలపై సిపిఎం మధురవాడ జోన్ నాయకుల ఆద్వర్యంలో మహ ధర్నా నిర్వహించారు, సుమారు ఏడాది కాలం గాజుతున్న అధికారుల్లో ఎలాంటి చలనం లేదని విమర్శించారు, ఫిర్యాదులు చేసిన లోకల్ మీడయాల్లోను, పత్రికలో వార్తలు వచ్చిన నేటికి కచ్చితంగా పదమూడు నెలలు ఐయ్యిందని ఇంతవరకు సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం అత్యంత దౌర్భాగ్యం మన్నారు, వివిధ రకాల పన్నులు వసూలు చేయడం తప్ప ప్రజల అనారోగ్యాలకు ప్రమాదం వాటిల్లే భారీ వాహనాలు ఒకదాని నుండి మరొక వాహనాలు లో లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న కారణంగా సిమెంట్ దూళి గాలికి ఎగిరి వచ్చి వెళ్లే ద్విచక్ర వాహనచోదకులపై, పాదచారులకు స్కూల్స్ వెళ్లే విధ్యార్థినులకు, పరిసర ప్రాంతాలలో ఇళ్లల్లో కి పడి నరక వేదన పడుతున్నా సరె నిమ్మకు నీరెత్తనట్టుగ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, సిమెంట్ పలకలు విరిగిపోయినవి కొన్ని అయితే కాలువల చెత్త తీసినప్పుడు తప్పించి తిరిగి యదా స్థానంలో పట్టక పోవడం మరింత వరి నిర్లక్ష్య వైఖరి కి అద్దంపడుతుంది అని ఇప్పటికైనా సత్వర సమస్యలు పరిష్కరింనట్లైతె ధర్నాలు ఉధృతం చేయడం తోపాటు ప్రజలు ఆగ్రహనికి అధికారులు గురి కావలసివస్తుందని నాయకులు డి.అప్పలరాజు, రాజకుమార్, హెచ్చరించారు .

అనంతరం వినతిపత్రం ఇచ్చారు, ఈ ధర్నా లో ప్రజలు, వామపక్ష కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిప్రపత్తులతో వంశీకృష్ణ దంపతులు




విశాఖ సిటీ : కార్తీక మాసం 4వ సోమవారం పర్వదినాన 10 వ వార్డ్ మద్దిలపాలెం , కె ఆర్ ఎం కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ ఉమా మహేశ్వర పంచాయతన అలయంలో విశాఖ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు ప్రత్యేక పూజాలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు అర్చకులు స్వాగతం పలికి పూజా ఏర్పాట్లు చేశారు.

పూజ అనంతరం స్వామి వారి జ్ఞాపిక ను, తీర్ధ ప్రసాధములు ఆలయ కమిటీ వారు అందజేశారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మొల్లి అప్పారావు, ఎర్రయ్య రెడ్డి, రామ్మూర్తి రెడ్డి, జగదీష్ రెడ్డి ,రమేష్ రెడ్డి, రమణమూర్తి రెడ్డి, రాజశేఖర్, బాయిన సునీల్ గారు, బోణి శివరామ కృష్ణ పాల్గొన్నారు. అనంతరం బీచ్ రోడ్ లో విండీస్ ఆన్ వీల్స్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప బిక్ష కార్యక్రమం



మధురవాడ : మహా విశాఖ 4వ వార్డు పరిధి పీఎం పాలెం, లక్ష్మణ పాలెం గ్రామంలో సోమవారం పోతిన పరశురామ్ గురుస్వామి పీఠంలో పోతిన ఎల్లాజీ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప బిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తిరువీధి ఊరేగింపు నిర్వహించారు అనంతరం బిక్ష కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు సుమారు 5000 మంది స్వాములకు, భక్తులకు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమం లో 4వ వార్డు అధ్యక్షులు బోట్ట అప్పలరాజు,5వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాస్,పోతిన శివ, గాదె రోసి రెడ్డి, పిళ్ళా సూరిబాబు, పిళ్ళా కృష్ణ మూర్తి, 4వ వార్డు మహిళ అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బుల్లయ్య కాలేజీ విద్యార్థికి అరుదైన గౌరవం



సీతమ్మధార : స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాలలో తృతీయ సంవత్సరం బి.ఎస్సీ. చదువుతున్న 2(A) ఆర్టిలరీ బ్యాటరీ, ఎన్ సి సి సీనియర్ అండర్ ఆఫీసర్ కె ఎస్ పి చక్రవర్తి ఇటీవల సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన ఎన్ సి సి దినోత్సవం సందర్భంగా (ఆంధ్ర, తెలంగాణ) రాష్ట్రస్థాయి ఉత్తమ కేడట్ గా ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమడోర్ ఎన్ ఎన్ రెడ్డి నుండి కమెండేషన్ సర్టిఫికెట్ అందుకొనడం మాత్రమే కాకుండా 2020 జనవరి లో జరుగబోయే 70 వ గణతంత్ర దినోత్సవం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొనే అవకాశం పొందాడు. ఈసందర్భంగా కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డా జి మధుకుమార్, డైరెక్టర్ డా కె సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డా జి ఎస్ కె చక్రవర్తి, సీనియర్ ఎన్ సి సి అధికారి కెప్టెన్ టి. బ్రహ్మానందరెడ్డి ఇతనిని అభినందించారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

## 26 నుంచి ఏప్రిల్ 14 వరకు

విశాఖ సిటీ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 14వ తేదీ వరకు అన్నీ మేనేజమెంట్ పాఠశాలల్లో పలు కార్యక్రమాలు నిర్వహించాలని విశాఖపట్నం జిల్లా విద్యాశా ఖాధికారి జిల్లా ఎక్స్ ఆఫీసియో కోఆర్డినేటర్ సమగ్ర శిక్షా మరియు సమగ్ర శిక్షా జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినటర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ నెల 26న అన్నీ పాఠశాలల్లో రాజ్యాంగ ప్రతిజ్ఞను విద్యార్థులతో చదివిం చేందుకు ప్రత్యేక అసెంబ్లీని నిర్వహించాలని సూచించారు. పాఠశాల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో చర్చలు వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు ఉపన్యాసాలు మరియు సదస్సులు నిర్వహించాలన్నారు.

**డిసెంబర్ నెలలో..** ప్రతీ రోజు ఉదయం అసెంబ్లీ సమయంలో ప్రాథమిక విధులు, బాధ్యతల పై విధ్యార్థుల తో పఠనం చేయించాలన్నారు. కరపత్రాలు బ్రోచర్లను పంపిణీ చేయాలన్నారు.

**ఫిబ్రవరి నెలలో..** : పాఠశాలల్లో ప్రాథమిక విధులు ఇతి వృత్తాంతలపై న్యాయవాదుల మరియు విద్యావేత్తలతో చర్చలు జరిపించాలన్నారు. అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని ఏప్రిల్ 14వ తేదీ న తెలుగు, ఇంగ్లిష్, ఉర్దు భాషల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం మరియు లఘు నాటికలు పోటీలను జిల్లాలో అన్ని పాఠశాలల్లో నిర్వహించాలన్నారు.

# ఘనంగా జర్నలిస్టుల క్రీడా సంబరాలు ప్రారంభం



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం-సిఎంఆర్-విస్జా ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఇక్కడ పోర్టు స్టేడియంలో జర్నలిస్టుల క్రీడా సంబరాలను రాష్ట్ర పర్యాటక, క్రీడల శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ క్రమం తప్పకుండా జర్నలిస్టులకు వీజెఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడలతో పాటు ఇంటర్ మీడియా స్పోర్ట్స్ను నిర్వహించుకోవడం అభినందనీయ మన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం దేశంలో ఇతర ప్రాంతాలకు ఆదర్శనీయమన్నారు. ఎంతో మంది సీనియర్ పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వలనే సమాజాభివృద్ధి సాద్యపడిందన్నారు. వీజేఎఫ్ నిర్వహిస్తున్న ఈ క్రీడలు ఒలింపిక్స్ను తలపిస్తున్నాయన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తోందని, విశాఖలో క్రీడాకారుల కోసం మరిన్ని క్రీడా ప్రాంగణాలు అందుబాటులోనికి రానున్నాయన్నారు. విఎంఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్,వైసీపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్, విశాఖఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకెరాజు , సమాచార పౌరసంబంధాల ఆర్జేడీ మణిరామ్,డిఎస్పిలు సిహెచ్ వివేకానంద, పి శ్రీనివాస్ తదితర్లు ఈ క్రీడా సంబరాల్లో పాల్గొని జర్నలిస్టు క్రీడాకారులకు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమానికి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. విద్య,వైద్యంతో పాటు క్రీడలకు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. వీజేఎఫ్ కార్యదర్శి ఎస్ దుర్గారావు మాట్లాడుతూ అందరి సహాకారంతోనే ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నామన్నారు. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 3వరకు జర్నలిస్టుల క్రీడా సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. వీజేఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయక్ అతిధులను స్వాగతించగా స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్బాబు, సాంబశివరావుల ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రీడాకారులు మార్చ్పాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. తదుపరి నాయకులు, జర్నలిస్టుల మధ్య టగ్ ఆఫ్ వార్ ను సరదాగా నిర్వహించారు. కార్యక్రమంలో వీజేఎఫ్ కోశాధికారి పిఎన్మూర్తి, ఉపాధ్యక్షులు టి నానాజీ, జాయింట్ సెక్రటరీ దాడిరవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు, ఎమ్మెస్సార్ ప్రసాద్, దొండ గిరిబాబు, జె వరలక్ష్మి, శేఖర్మంత్రి, మాధవరావు, గయాజ్, దివాకర్, డేవిడ్ తదితర్లు పాల్గోనగా పెద్ద ఎత్తున జర్నలిస్టుల క్రీడాకారులు హజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపని చేసినా దీర్ఘకాలిక మన్నిక ఉండాలి

కాలక్రమేణా సుందరీకరణ ప్రాజెక్టు వన్నె తగ్గకుండా చూసుకోవడంతో పాటు ఆకర్షణీయంగా ఉండేందుకు కావాల్సిన అన్ని పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కడప, పులివెందులను మోడల్టౌన్స్గా తీర్చిదిద్దాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన సహాయాన్ని పులివెందుల ఏరియా డెవలప్మెంట్ ఏజెన్సీ (పాడా) నంచి తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పులిచింతలలో వైఎస్సార్ ఉద్యానవనం ప్రణాళికను , విశాఖపట్నంలో లుంబినీ పార్క్ అభివృద్ధిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇదే తరహాలో పోలవరం వద్ద కూడా పార్క్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

### మరో ముందడుగు

ప్రజలను కోరారు. ఎలాంటి ఫిర్యాదునైనా 15 రోజుల నుంచి నెల రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్తో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ, డీజీపీ గౌతమ్ సవాంగ్, ఏసీబీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బలమైన భారత్ కోసం బీజేపీ పనిచేస్తోంది

కారణంగానే వాటికి పరిష్కారం చూపలేదని ఆయన ఆరోపించారు. కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపుతామని తాము ఎన్నికల ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన రీతిలోనే తాము వాటికి పరిష్కారం చూపించామని ఆయన తెలిపారు.

దేశాన్ని ఐక్యంగా ఉంచడంతో పాటు బలమైన భారత్ కోసం బీజేపీ పనిచేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు. కొన్నేళ్లుగా పెండింగ్లో ఉన్న అయోధ్య సమస్యకు పరిష్కారం చూపి, ప్రజలను సంతోషపెట్టామని ప్రకటించారు. జార్ఖండ్లో బలమైన, స్థిరమైన ప్రభుత్వం నెలకొనాల్సిన అవసరం ఉందని, గత ఐదేళ్లుగా బలమైన ప్రభుత్వమే పాలించిందని, మరో ఐదేళ్లు ఇలాగే కొనసాగాలని ప్రధాని ఆకాంక్షించారు.

సుస్థిరత, సుపరిపాలన, అభివృద్ధి, ఆత్మగౌరవం, జాతీయ భద్రత అనే అంశాల ప్రాతిపదికపై బీజేపీ రాష్ట్రంలో పాలించింది తెలిపారు. రాష్ట్రంలోని ప్రతిపక్షాలు కేవలం అధికారాన్ని కైవసం చేసుకోడానికే కూటమిగా ఏర్పడ్డాయని, ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో తిరిగి అస్థిరత ఏర్పడుతుందని ప్రధాని మోదీ హెచ్చరించారు.

# విశాఖ ఖ్యాతిని ప్రజ్వలింపజేసేలా విశాఖ ఉత్సవ్

నగరం ఎలాగో, ఆంధ్ర ప్రదేశ్కు వైజాగ్ అలాం టిదని ఆయన తెలిపారు. విశాఖ ఉత్సవ్ను ప్రతిరోజు లక్షమంది పర్యాటకులు సందర్శించే లా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. భీమిలి ఉత్సవాన్ని ప్రతిరోజు దాదాపు 30 వేల మంది సందర్శించారని తెలిపారు. ఉత్సవానికి ప్రధాన వేదికగా ఆర్కే బీచ్ ఉంటుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఆర్కే బీచ్ లో ప్రధాన వేదిక, నోవాటెల్ హోటల్ ఎదురుగా జాతర వేదికను, స్థానిక కళాకారుల కోసం ప్రత్యేకంగా వైయస్సార్ సిటీ సెంట్రల్ పార్క్ లో మరొక వేదికను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్థానికుల మనోభావాలు



గౌరవించేలా, గుర్తించేలా ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. వైయస్సార్ సిటీ సెంట్రల్ పార్క్ లో ఫ్లవర్ షో ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్నివాల్లో 10 వేల మంది విద్యార్థులు, 500 మంది జానపద కళాకారులు, వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శిస్తామని తెలిపారు. ఆర్కే బీచ్ ప్రధాన వేదిక వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పర్యాటకులు చూసేందుకు ఎగ్జిబిషన్ స్టాల్స్ను, ఫుడ్ కోర్టులను, ఇంకా అమ్యూజ్మెంట్ పార్క్ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని యువత వేడుకల్లో పాల్గొనేలా బాక్సింగ్, బాడీ బిల్డింగ్, కబాడీ, బీచ్ వాలీబాల్ క్రీడలలో పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ఇస్తామని తెలిపారు.

ఆధ్యాత్మిక పర్యాటకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల నమూనాలను పర్యాటకుల కోసం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎకో టూరిజం ప్రోత్సహించడానికి గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా స్టాళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏటికొప్పాక బొమ్మలు, అరకు కాఫీ, అనకాపల్లి బెల్లం, మాడుగుల హల్వా, చింతపల్లి చింతపండు స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, ప్రైవేటు టూరు ఆపరేటర్ల సహకారంతో ప్రత్యేక సిటీ టూర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరంలోని అన్ని పర్యాటక స్థలాలను సందర్శించడానికి ప్రజలకు ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. బీచ్ రోడ్డులో లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలలో, విదేశాలలో ఉన్న విశాఖ వాసులు ఈ ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతున్నామని తెలిపారు.

వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణంలో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు.

నగర పోలీస్ కమిషనర్ ఆర్ కె మీనా మాట్లాడుతూ ఉత్సవాలను సందర్శించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గొల్ల బాబురావు, యు వి రమణ మూర్తి రాజు, కరణం ధర్మశ్రీ, కె. భాగ్యలక్ష్మి, గుడివాడ అమర్నాధ్, వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, సమన్వయకర్తలు మళ్లా విజయప్రసాద్, కేకే రాజు, రూరల్ జిల్లా అధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ముఖ్య నాయకులు అక్కరమాని వెంకటరావు, కోలా గురువులు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు రాధాకృష్ణమూర్తి, జిల్లా పర్యాటక అధికారి పూర్ణిమా దేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెపై జేఏసీ వెనకడుగు

నిచ్చారు. ఇదే విషయమై సోమవారం మీడియాతో మాట్లాడిన జేఏసీ నేతలు.. కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా సమ్మెను విరమిస్తున్నట్లు చెప్పారు. కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత యాజమాన్యం నుంచి కనీసం స్పందన రాలేదని అన్నారు. ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరించిందన్నారు. ప్రభుత్వ నిర్బంధకాండ మధ్య నిరసన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.

అధికారులు కొంతమంది ఆర్టీసీని అమ్ముకునే ప్రయత్నం చేశారని అశ్వత్థామరెడ్డి ఆరోపించారు. ఆర్టీసీని ప్రైవేటీకరించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. దానిని అడ్డుకోవాలన్నారు. సమ్మె విరమించినా నైతిక విజయం కార్మికులదేనని అన్నారు. కార్మికులు ఓడిపోలేదని, ప్రభుత్వ గెలవలేదని పేర్కొన్నారు. హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం లేబర్ కోర్టుకు వెళ్లాల్సి ఉందన్నారు. కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా కార్మికులందరూ విధులకు హాజరవ్వాలని అశ్వత్థామరెడ్డి కోరారు. సెకండ్ షిఫ్ట్ వాళు కూడా విధులకు రావాలన్నారు. ఇన్ని రోజులు బస్సులు నడిపిన తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లు ఇక డ్యూటీలకు హాజరుకావొద్దని విజ్ఞప్తి చేశారు.

# రాజధాని పేరుతో రైతులను ముంచారు

వ్యతిరేకం కాదని బొత్స అన్నారు. పేద విద్యార్థుల కోసమే ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నప్పటికీ.. ప్రజలందరూ ఇంగ్లీషు మీడియాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. సామాన్యులు ఇంగ్లీష్ మీడియం చదవకూడదా అని ప్రశ్నించారు. ప్రజలను నుంచి వ్యతిరేకత రావడంతో ఈ విషయంపై చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు.

# 'మహా' పీఠంపై ఫడ్నవీస్

మంగళవారం ఉదయం 10:30 గంటలకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వనుంది. మరో వైపు సోమవారం మధ్యాహ్నం ఎన్సీపీ, శివసేన, కాంగ్రెస్ నాయకులు గవర్నర్ కోశ్యారీని రాజ్భవన్లో కలిశారు. తమకు 162 ఎమ్మెల్యేల మద్దతు ఉందని గవర్నర్కు లేఖ అందజేశారు. తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్ను కోరారు.

ఎప్పుడుంటే ఎప్పుడు 162 ఎమ్మెల్యేల మద్దతు చూపిస్తామని ఎన్సీపీ, శివసేన, కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 145.

# విఎంఆర్డిఏ గ్రీవెన్స్‌కు 6 దరఖాస్తులు

■ వారంలోగా తీసుకున్న చర్యలను తెలియజేస్తాం

■ మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు



సిరిపురం: సోమవారం విఎంఆర్డిఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్ కు సోమవారం ఆరు దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను కమిషనర్ పి. కోటేశ్వర రావు స్వీకరించారు. వీటిలో రెండు ఎస్టేట్ విభాగానికి చెందినవి కాగా నాలుగు ప్లానింగ్ విభాగానికి చెందినవి. అందిన దరఖాస్తుల పై వారం లోగా చర్యలను తెలియజేస్తామని కమిషనర్ దరఖాస్తుదారులతో తెలిపారు. మధురవాడ సర్వే నంబర్ 262/30-38 నందు తీను కొనుగోలు చేసిన ఇళ్ల ంతాళానికి ఏళ్లగా నష్టపరిహారం కోరుతూ బి.జీవరత్నం ,అక్కిరెడ్డి పాలెం వద్ద వుడా పంచవటి హౌసింగ్ పదకం లో భూములను నష్ట పోయామని వాటికి పరిహారాన్ని ఇప్పించాలని ఎస్.రామరావు వినతులను సమర్పించారు . కమిషనర్ పి. కొటేశ్వర రావు స్పందిస్తూ ఎస్టేట్ అధికారి ఎస్. వి. లక్ష్మణ మూర్తి కి పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. పెందుర్తి మండలం ,రామాపురం గ్రామం వద్ద పెట్రోల్ /డిజిల్ అవుట్ లెట్ ఏర్పాటుకు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ కావాలని దరఖాస్తు చేశారు .వుడా అప్రూల్ చేసిన ఎల్.పి.నెం. 16/91 నందు తన ఫ్లోట్ ను సర్వే జరిపించి ,ప్లాన్ మంజూరు చెయ్యల్సాని గొంప సూర్య ప్రకాష్ రావు దరఖాస్తు చేశారు . అనకాపల్లి మండలం మారేడు పూడి సర్వే నెంబర్ 379/26 నందు అక్రమ నిర్మాణాలు కడుతున్నారని ఈగల రమణ ఈ గ్రీవెన్స్ నందు ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎస్టేట్ అధికారి ఎస్. వి. లక్ష్మణ మూర్తి, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్, పిఓ తదితరులు హాజరైనారు.

# డయల్ యువర్ కలెక్టర్‌కు 6 కాల్స్



విశాఖపట్నం: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి ఆరుగురు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. జెసి 2 ఎం.వి.సూర్యకళ ఫోన్ కాల్స్ కు సమాధానాలు ఇచ్చారు. కొయ్యూరు మండలం మాకవరం గ్రామం నుండి ఎస్ నాయుడు ఫోన్ చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం లేదని, అర్హత ఉన్న గిరిజనేతరులకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. నర్సీపట్నం నుండి శివనారాయణరాజు మాట్లాడుతూ పట్నంలోని పెద్ద బొడ్డేపల్లి మెయిన్ రోడ్డు పైన చేపలు విక్రయిస్తున్న నందున ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చేపల దుకాణాలను పక్కనే ఉన్న రైతు బజార్‌లోనికి తరలించవలసిందిగా ఆదేశించాలని అభ్యర్థించారు. గొలుగొండ మండలం ఎల్లవరం గ్రామానికి చెందిన సాయి గోపాల్ సబ్బవరం నుండి బీసెట్టి అప్పారావు రోలుగుంటకు చెందిన శ్రీనివాస్ ఫోన్ చేసి ఈ సమస్యలను పరిష్కరించ వలసిందిగా కోరారు.

# 'కన్నె వయసు'కు 46 ఏళ్లు

## పోస్టర్ ఆవిష్కరించిన విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు



విశాఖపట్నం: అలనాటి మేటి చిత్రం కన్నెవయసు 46 వసంతాల మహోత్సవ వేడుకల పోస్టర్‌ను విశాఖపట్నం మెట్రో ప్రాంత అభివృద్ధి సంస్థ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో చారిత్రక విశేషాలకు ఆలవాలంగా నిలిచిన సినీపరిశ్రమ అందించిన మరో ఆణిముత్యం కన్నె వయసు చిత్రం అన్నారు. ఆ చిత్రం లో పనిచేసి, నాటి బృంద సభ్యులను సత్కరించుకోవడం ద్వారా తనకు అండగా నిలిచిన సినీ పరిశ్రమకు కృతజ్ఞత తీర్చుకుంటున్న సత్యశ్రీ ( నేటి చిత్ర దర్శకుడు) అభినందనీయులున్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో దర్శక - రచయిత తనికెళ్ళ సత్యశ్రీ, ఐవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యకమంలో నాటి చిత్ర కథానాయిక రోజా రమణి, చిత్ర దర్శకుడు ఓ ఎస్ ఆర్ అంజనేయులను సత్కరించనున్నారు. ఈ కార్యకమం ఈ నెల 28న విశాఖపట్నంలోని మద్దిలపాలెం కూడలి వద్ద గల కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించనున్నారు. 23 ఏళ్ళ క్రితం తన జీవితానికి పునర్జన్మ లభించిందన్నారు. దీనికి గుర్తుగా నవంబర్ 28అని, ఆ రోజున పలువురిని సత్కరించుకున్నట్టు తెలియచేసారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా వీఎంఆర్‌ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు, కేజీహెచ్ సూపరిటెండెంట్ డాక్టర్ అర్జున్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా జాతీయ పాత్రికేయ సంఘం కార్యదర్శి, వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, మల్లారెడ్డి ఆసుపత్రి (హైద్రాబాద్) నిర్వహణ అధికారి జి. ప్రభాకర్ రెడ్డి, అరబిందో ఫార్మాస్యూటికల్ ప్రతినిధి జి. సాయి బాబు, హోటల్ కారంత్స్ అధినేతలు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రబోధ్ కుమార్, సిద్ధాంతి పిఠాపురం 10 వ శక్తిపీఠం వంశపారంపర్య అర్చకులు కోట వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ఆంధ్రభూమి వెన్నెల కాలమిస్ట్ సరయూ శేఖర్, సూర్య దినపత్రిక రీజనల్ మేనేజర్ కె. రాజారావులకు ఆత్మీయ సత్కారం చేయనున్నారు. సినీ నేపథ్య గాయకులు, మాధవపెద్ది (ఫేం) చింతలపాటి సురేష్ ఆధ్వర్యంలో సంగీత విభావరి జరుగనుంది.

# అన్యమత ప్రచారం బోర్డుతో సింహగిరి పై సిటీ బస్సులు




సింహాచలం : సింహగిరిపై భక్తులను తరలిస్తున్న సింహాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుల పై అన్యమత ప్రచారాన్ని సంబంధించిన స్టిక్కర్లు ఉండడాన్ని దేవస్థానం ట్రాన్స్ పోర్ట్ సూపరింటెండెంట్ ముద్దాడ వెంకట రమణ గమనించి ఆ బస్సులను నిలిపివేశారు బస్సు డ్రైవర్, కండక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు అన్యమత ప్రచారం బోర్డులు కలిగిన సిటీ బస్సులను సింహగిరిపై నడపడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలియ చేశారు ఈ విషయాన్ని వెంకటరమణ ఆలయ ఈవో వెంకటేశ్వరరావుకు తెలియజేశారు బస్సులో ఉన్న ప్రయాణికులు దించి వేసి ఆ బస్సులను ఖాళీగా దిగువకు వెంకటరమణ పంపించి వేశారు. సింహగిరిపై వచ్చేసిన బస్సులపై హిందూ మత ప్రచారం తప్ప అన్యమత ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని అటువంటి బస్సు తీసుకురావద్దని ఆర్టీసీ ఉద్యోగులకు వెంకటరమణ తెలియజేశారు.

ఈ సంఘటనపై సింహాచలం డిపో మేనేజర్‌కి తీసుకెళ్లగా అన్యమత ప్రచారం చేస్తున్న బోర్డులు ఉన్న బస్సులను కొండమీదకు పంపకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఘనంగా అంబలం పూజ



భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్, స్మిత్ వీధిలో ఉన్న అభయాంజనేయ నిలయం వద్ద అయ్యప్పస్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త లచ్చుబుగత రామకృష్ణ (అంజనీ పుత్ర) , ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామి వారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేసారు. అదేవిధంగా అడిదం సన్యాసిరాజు గురుస్వామి బృందం చే అయ్యప్ప భక్తిరంజని కార్యక్రమం నిర్వహిం చారు.

ఈ ఆంబలం పూజా కార్యక్ర మంలో అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములు అత్యధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీక రించారు. పలువురు స్వాములు, భవానీలు భజనలో పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాస ప్రసంగం




విశాఖ సిటీః వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్‌లో 25న జరిగిన పాత్రికేయుల సమావేశంలో సఖీత్ క్రియేషన్స్ ఎం.డి. గణేష్ రథో, సంస్కృతి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు ఎన్.ఎన్.ఆర్. మాట్లాడుతూ సఖీత్ క్రియేషన్స్, సంస్కృతి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో విశాఖ వాసి డాక్టర్ ఎన్.సీతారామ కృష్ణారావు వ్యక్తిత్వ వికాస ప్రసంగం ద్వారా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సరికొత్త రికార్డ్ నెలకొల్పడానికి ఈ నెల 27న సుజాతానగర్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాలులో ఉదయం 7 గంల నుండి రాత్రి 7 గంల వరకు 12 గంటల నిరిరామంగా వ్యక్తిత్వ వికాస ప్రసంగం ద్వారా చేస్తున్న రికార్డ్ ప్రయత్నానికి అందరి ప్రోత్సాహం ఉండాలని కోరారు. కృష్ణారావు మాట్లాడుతూ నేను చేసే ఈ రికార్డ్ ప్రయత్నంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, యువతకు, సమాజంలోని అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా 30+ అంశాలతో కూడిన విధంగా నా ప్రసంగం ఉంటుందని అందుకు అందరి సహకారం ఉండాలని కోరారు. అతిథులుగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నమనేని అదీప్ రాజ్, వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు కూటికుప్పల సూర్యారావు లతో పాటు నగరానికి చెందిన రాజకీయ, విద్యా, పారిశ్రామిక ప్రముఖులు పాల్గొంటారని తెలియజేసారు. ఈ సమావేశంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికార ప్రతినిధి కోరుకొండ రంగారావు పాల్గొని రికార్డ్ నియమాలను తెలియజేసారు.

# జాతీయ న్యాయ దినోత్సవం

విశాఖపట్నంః 1979లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబర్ 26న న్యాయ దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రకటించారు.

భారతదేశం స్వాతంత్ర్య పొందిన తర్వాత రాజ్యాంగ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీ సభ్యులు రాజ్యాంగ ముసాయిదా తొలి ప్రతులమీద 1949 నవంబర్ 26న సంతకాలు చేశారు.

న్యాయవ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పనిచేస్తుంది కనుక ఈ తేదీని జాతీయ న్యాయ దినోత్సవంగా ప్రకటించారు. ఈ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులు సమావేశమై ప్రతిజ్ఞ చేస్తూ ఉంటారు.

చట్టం ముందు అందరూ సమానమేనని తెలియజేయడం, సత్వర న్యాయం కోసం కృషిచేయడం న్యాయ దినోత్సవ ధ్యేయం. ప్రభుత్వాలు చేసే చట్టాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించే విగా ఉన్నా ఆ చట్టాలు చెల్లవని చెప్పే అధికారం రాజ్యాంగ ధర్మాసనాలకుంది. సుప్రీం కోర్టు చెప్పే తీర్పు చట్టం కూడా అవుతుంది.

ఇలాంటి తీర్పును ప్రభుత్వం అమలు చేయకూడదని అనుకుంటే, దాని కనుగుణంగా ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా చట్టాన్ని రూపొందించాల్సి ఉంటుంది.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

*- సి.బి.ఐ విశ్రాంత జె.డి. లక్ష్మీనారాయణ*



విశాఖ సిటీ : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సి.బి.ఐ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ అన్నారు. కార్తీక మాసం సందర్భంగా మనమంతా పూజించే ఉసిరి చెట్లను నగరంలో 200 పైగా నాటే కార్యక్రమాన్ని సోమవారం ఉదయం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఎ. ఎస్. రాజా ఉమెన్స్ కాలేజి లో రెండు చెట్లను నాటారు అనంతరం. ఎస్. వి. వి. పి. డిగ్రీ కాలేజీలో ఉసిరి చెట్టు నాటడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అత్యధిక స్థాయిలో మన దేశీయ చెట్లను నాటాలి అన్నారు. అంతేకాక పక్షులు గూళ్ళు పెట్టే, పక్షులకు ఆహారాన్ని ఇచ్చే చెట్లను విస్తారంగా పెంచాలన్నారు. మర్రి, రావి, వేప, మారేడు, నేరేడు తదితర చెట్లను విస్తారంగా పెంచడం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవాలన్నారు. నారు ప్రస్తుతం ఢిల్లీలో ధూళి కణాలు మంచు వల్ల ప్రజలు జీవించ టానికి చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. మన విశాఖపట్నం లో సైతం కాలుష్యం అధికంగా ఉందన్నారు. దీనిని నివారించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాము ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో రెండు లక్షల విత్తన బంతులు చల్లడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక 1000 విత్తన బంతులు తయారుచేసి సముద్రతీరంలోనూ కొండలపైన చల్లాలని కోరారు. భూ ఉపరితలంపై ఉష్ణోగ్రతలు పెరగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెకనుకి 1000 మెట్రిక్ టన్నుల వంతున ఆక్సిజన్ తగ్గిపోతుందన్నారు. ఈ తరుణంలో అడవులను రక్షించుకునే బాధ్యత చెట్లను పెంచవలసిన అవసరం మన మీద ఉందన్నారు. దీనిని దృష్టిలోని తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ జె డి ఎఫ్ పెద్ద ఎత్తున చేపట్టిందన్నారు. ప్రధానంగా విద్యార్థుల్లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అనే తపన పెరగాలన్నారు. విశాఖ మహానగరంలో తమ జె డి ఎఫ్ 200 ఉసిరి మొక్కలు నాటడం జరుగుతుందన్నారు.

### 27న విభిన్న ప్రతిభావంతులకు క్రీడల పోటీలు

శ్రీకాకుళం : విభిన్న ప్రతిభావంతులకు ఈ నెల 27వ తేదీన క్రీడల పోటీలను నిర్వహిస్తున్నామని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కె.జీవన్ బాబు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో విభిన్న ప్రతిభావంతులలైన జూనియర్లు, సీనియర్లకు ఆటపోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల్లో ఉత్సాహం, ఆత్మస్థైర్యం, నైపుణ్యాలను పెంపొందించుటకు క్రీడల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అంధులకు 39, బధిరులకు 21, చలన సంబంధ విభిన్న ప్రతిభావంతులకు 38, మానసిక విభిన్నప్రతిభావంతులకు 16 రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీలను 27వ తేదీ ఉదయం 9.30 గంటల నుండి ప్రారంభం అవుతుందని అన్నారు.

**ఉత్తర రైల్వే**

టెండరు ప్రకటన నెం. 15/2019-2020 తేది: 22.11.2019

ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్ల ఆహ్వానం

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ల మేనేజర్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.స ం | టెండరు నెం. | సంక్షిప్త వివరణ | పరిమాణం | గడువు తేది |
|---|---|---|---|---|
| 01 | 07190299 | డంప్ వాల్వ్ | 321 నెం.లు | 20.12.2019 |
| 02 | 09192570 | డ్రాఫ్ట్ గేర్ ఏర్పాట్లుకు డ్రాఫ్ట్ గేర్‌తో సహా | 1340 నెం.లు | 31.12.2019 |
| 03 | 07191913 | అత్యవసర బ్రేక్ ఎక్సలేటర్ ఇబి3 ఎస్/ఎల్ | 128 నెం.లు | 31.01.2020 |

గమనిక : 1. అమ్మకందారులు పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. 2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు

ఫ్యాక్స్ నెం.: 011-23384008 ఇ-మెయిల్ అడ్రస్: cos@nr.railnet.gov.in 3779/19

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

# గీతం దంతకళాశాల విద్యార్థికి ఐడిఏ బంగారుపతకం



సాగర్‌నగర్: గీతం దంత వైద్య కళాశాల-ఆసుపత్రిలో మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (ఎమ్‌డిఎస్) కోర్సు అభ్యసిస్తున్న డాక్టర్ ఎమ్.నీహారిక ఇటీవల ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్వహించిన పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. డాక్టర్ ఎమ్.నీహారిక ప్రత్యేకంగా ఓరల్ పాథాలజీ మరియు మైక్రోబయాలజీలో చూపిన ప్రతిభకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) బంగారు పతకాన్ని ప్రకటించింది. కాగా సోమవారం గీతం దంత కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర ప్రసాద్ విద్యార్థిని ప్రతిభను అభినందిస్తూ ఐడిఎ తరపున బంగారు పతకాన్ని, సర్టిఫికేట్‌ను అందజేశారు.

# సామూహిక రుద్రాభిషేకం

భీమునిపట్నం: తగరపువలస లో కార్తీక మాసం నాల్గవ సోమవారం సందర్భంగా స్థానిక పెంట వెంకట రమణ శర్మ ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ పిల్లలచే ట్రస్ట్ ఆవరణలో శివునికి సామూహిక రుద్రాభిషేకం, అర్చన చేయించినట్లు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ పిల్లలకు ఆయురారోగ్యాలు కలగాలని ఉద్దేశ్యంతో శర్మ ఈ అభిషేకాలు,అర్చనలు చేయించినట్లు చెప్పారు. ఈ పూజకు కావలసిన సామాగ్రిని రాధికా షాపింగ్ మాల్ అధినేత కొప్పల అప్పారావు, అనూష దంపతులు ఇచ్చారనీ అన్నారు.

## డిశంబర్ 1న పూర్వవిద్యార్థుల కలయిక

భీమునిపట్నం: డిశంబర్ 1న స్థానిక సిబిఎం హైస్కూల్ లో 1982-83, పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయక నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఆరోజు ఉదయం ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి తదుపరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం విందు, విద్యార్థుల మధుర జ్ఞాపకాలు,మెమెంటో బహూకరణ,సంగీత విభావరి తదితర కార్యక్రమాలు ఉంటాయనీ అన్నారు. ఇప్పటికే ఈ బ్యాచ్ చదివిన విద్యార్థులను సంప్రదించినట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు ఎస్.జోగారావు తెలిపారు.

క్రీడల ద్వారా శారీరక దృఢత్వం,

# మానసిక వికాసం కలుగుతుంది

*ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్*



సీతమ్మధార : స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాల లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కు అనుబంధం అయిన అంతర కళాశాలల ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ లాంఛనంగా ప్రారంభించారు.

అనంతరం ప్రముఖ ఫుట్ బాల్ కోచ్ పి.కొండలరావును కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో శారీరక వ్యాయామం కూడా అత్యంత ఆవశ్యకమని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మరియు మానసిక వికాసం కలుగుతుంది అని, 2019-20 విద్యా సంవత్సరం లో వివిధ క్రీడల్లో అంతర కళాశాలల స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించి, ప్రతిభను చూపిన క్రీడా కారులు ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు కు ప్రాతినిధ్యం వహిస్తారు అని, ఆంధ్ర విశ్వవిద్యాలయం కు అనుబంధం గా ఉన్న డా లంకపల్లి బుల్లయ్య కళాశాల యొక్క పాలకవర్గం, ముఖ్యంగా సెక్రటరీ కరస్పాండెంట్ డా జి మధుకుమార్ ఇస్తున్న ప్రోత్సాహం ప్రశంసనీయం అని ఉటంకించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి ఎస్ కె చక్రవర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అత్తిలి జగన్నాథరావు, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా జి మధుకుమార్ , వివిధ కళాశాలల నుంచి ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల స్కిల్ డెవలప్‌మెంట్ అసిస్టెంట్ డీన్ డాక్టర్ వి రాధాదేవి, మీడియా కోఆర్డినేటర్ పిళ్ళా రమణమూర్తి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

# విజయభాను
## సంపాదకీయం

## పార్టీ మార్పిడులు

రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో మారటం సర్వసాధారణంగా స్వప్రయోజనాల కోసం జరుగుతుంటుంది. ఆయా పార్టీలకు ఉండే మౌలిక సిద్ధాంతాలను బట్టి మారటం ఒకటైతే, సిద్ధాంతాల లో ఎక్కువ తేడాలు లేకున్నా పరిపాలన తీరును చూసి మారటం ఇంకొకటి అయితే, ఇటువంటివి ఏమీ లేకున్నా కృత్రిమ కారణాలను చూపు తూ స్వప్రయోజనాల కోసం మారటం మరొకటి. మరొకస్థాయిలో చూసినప్పుడు, ఎన్నికలకు ముందు, సరిగా ఎన్నికల సమయంలో, ఎన్నికలు ముగిసినాక అంటూ మూడు విధాలైన సమయాలలో ఆ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటినన్నింటిని జాగ్రత్తగా పరిశీలించిన మీదట గాని ఏది ఆరోగ్యకరం, ఏది కాదు? దేనివల్ల రాజకీయానికి, ప్రజాస్వామ్యానికి మేలు జరుగవచ్చు, దేనివల్ల కాదు? అనే ప్రశ్నలపై ఒక అభిప్రాయానికి రాలేము. ఇప్పుడు ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీ మార్పిడులను చూద్దాము. అక్కడ గత అయిదేళ్లుగా టీడీపీ అధికారంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నాయి. ప్రతిపక్షంలో బీజేపీ, కమ్యూనిస్టులు, జనసేన వంటి మరికొన్ని పార్టీలు కూడా ఉన్నాయి. వీటిలో జనసేన 2014 ఎన్నికల తర్వాత రంగంలోకి వచ్చిన కొత్త పార్టీ. మొత్తానికి వీటికి అన్నింటికి తమ తమ సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోలు ఉన్నాయి. ఏ పార్టీలో ఏ సామాజికవర్గానిది ఆధిపత్యమో అందరికీ తెలుసు. ఏ పార్టీ నాయకుని సామ ర్థ్యం, మంచిచెడులు ఏమిటో ఎవరికీ కొత్తగా చెప్పవలసింది లేదు. గతంలో పరిపాలించింది టీడీపీ అయినందున వారి పరిపాలన గురించి కూడా తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల వేళ అయినందున ఎవరు ఏ హామీ లు ఇస్తున్నారో చూస్తున్నదే. రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొకపార్టీకి మారటం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ ఇటీవల మామూలుకన్న ఎక్కువగా జరుగుతున్నది. అట్లా మారుతున్న వారు అందుకు చెప్తున్న కారణాలు రెండుచోట్ల వేర్వేరుగా ఉంటున్నాయి. అందులో ఏవి సమంజసమైనవో, ఏవి కృత్రిమమైనవో గ్రహించటం నిష్పాక్షికులైన పరిశీలకులకు కష్టమైన విషయం కాదు. ఈ భిన్నమైన కారణాలు ఆ రెండు రాష్ట్రాలలోని మౌలిక రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతున్నాయనాలి. ఎవరు ఎదుటి వారిని ఏమని విమర్శిస్తున్నారన్నది సాధారణ రాజకీయం అయినందున దానిని ఈ జాబితాలోకి తీసుకురావలసిన అవసరం లేదు. ఇటువంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు, పార్టీ మార్పిడులు జరుగుతున్నాయి. అవి ఎట్లానో గమనించండి. మారుతున్న వారిలో కొందరు కనీసం ఒక సాకుగానైనా ఏదో ఒక కారణం చెప్తుండగా, కొంద రు అసలు ఏమీ చెప్పటం లేదు. ఏదో ఒక కారణం చెప్పే దానిలో అది సాకు మాత్రమేనని స్పష్టంగా అర్థమవుతుంటుంది. అందుకు ఒక మోస్త రు విలువ అయినా కన్పించదు. వినేవారికి నవ్వు వస్తుంది లేదా వెగటు పుడుతుంది. అంతేతప్ప ఆ కారణం నిజం అయి ఉంటుందా అని ఒక క్షణం అయినా ఆలోచించాలనిపించదు. ఉదాహరణ ఒకరు ముఖ్యమం త్రి చంద్రబాబుకు ప్రత్యేక హోదా విషయంలో నిజాయితీ లేదంటారు. ఉత్తరాంధ్ర పట్లనో, రాయలసీమ పట్లనో ఏదో ఒక నియోజకవర్గం పట్ల, ప్రాజెక్టు పట్ల, సామాజికవర్గం పట్ల శ్రద్ధ లేదంటారు. చంద్రబాబుకు ఇవి ఉన్నాయని, అయినప్పటికీ వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన టం లేదు. ఇవన్నీ నిజమే అయి ఉండవచ్చు. కానీ పార్టీ ఇప్పుడు మారుతున్న వారికి ఇదంతా గత అయిదేళ్ల కాలంలో గుర్తురాలేదు. పార్టీలు మారే వారిలో కొందరు ఇటువంటి సాకులు వెతకటం ఎప్పుడై నా, ఎక్కడైనా ఉన్నదే. కానీ దానిస్థాయి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కన్పించినంతగా లోగడ కనీసం ఉమ్మడి రాష్ట్రంలో లేదు. దీనిఅర్థం చంద్రబాబు ఒక బాధితులు అవుతున్నారని కాదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమాజం వివిధ కారణాల వల్ల ఇంతగా పతనమైందనే మౌలి క మార్పును గుర్తించాలి. ఈ స్థితికి చంద్రబాబు ఎంత బాధితులో అంత దోషి కూడా. ఈ పతనానికి వీరంతా కారకులు. వీరంతా బాధితులు. తెలంగాణ విషయానికి వస్తే, ఇక్కడ ఇతర పార్టీల నుంచి అధికారపక్షంలోకి మారుతున్న వారు అభివృద్ధి, సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలన, నాయకత్వ బలం అనే కారణాలను చూపెడుతున్నారు. ఇందులో ఒక విచిత్రం ఉంది. పార్టీలోకి మారే వారిలో ఎందరికి ఇవే నిజమైన కారణాలు అవుతున్నాయో తెలియదు గాని, అవి తోసిపుచ్చలేనివి మాత్రం కాదని గమనించాలి. గత అసెంబ్లీ తీర్పు ఇందుకు ధృవీకరణం. అది చాలదన్నట్లు కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు అన్నీ గణనీయంగా బలహీనపడుతున్నాయి. తిరిగి కోలుకోగల సూచనలు కనుచూపు మేరలో లేవు.

## జిల్లాలో అదనంగా 17 పోలింగ్ కేంద్రాలు

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి



విశాఖపట్నం : జిల్లాలో 17 ఎన్నికల పోలింగ్ కేంద్రాలు అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఉప ఎన్నికల అధికారి అయిన జిల్లా రెవిన్యూ అధికారి ఎం.శ్రీదేవి తెలిపారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2020 పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పై రాజకీయ పార్టీల వారు అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. జిల్లాలోని విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా 10 పోలింగ్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేస్తున్నామని, భీమిలి లో 5, గాజువాకలో 2 కొత్త కేంద్రాలు గుర్తించామని చెప్పారు. అయితే భీమిలిలో సాంకేతికంగా మూడు కేంద్రాలు పేరు మార్పుతో 5 నూతన పి.ఎస్.లుగా గుర్తించామని వివరించారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం లో కొత్తగా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం, ప్రస్తుతం ఉన్న ఒక కేంద్రాన్ని రద్దు చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 4052 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్. అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి ఏ.పి.ఎం సత్యనారాయణ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. విజయానంద రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాని సుధాకర్, బి.ఎస్.పి.పార్టీ జిల్లా అధ్యక్షులు అడపాక దాసిరాజు, సెక్షన్ పర్యవేక్షకులు ఎం.సూర్యకళ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెర్క్ అడ్వయిజరీ బోర్డు సభ్యునిగా రామరాజు



ఆంధ్రాయూనివర్సిటీ : నగరానికి చెందిన ప్రముఖ ఐవిఎఫ్ నిపుణుడు, క్రిష్ణ ఐవిఎఫ్ క్లీనిక్ డైరెక్టర్ ఏయూ గౌరవ ఆచార్యుడు డాక్టర్ జి.ఏ రామరాజు అంతర్జాతీయ బహుళ జాతి సంస్థ మెర్క్ గ్లోబర్ అడ్వయిజర్‌గా నామినేట్ అయ్యారు. రిసెప్టర్ పోలిమార్ఫిజం రంగంలో ఈయనను అడ్వయిజర్‌గా నామినేట్ చేసినట్లు మెర్క్ ఇంటర్నేషనల్ గ్లోబర్ మెడికల్ ఎఫైర్స్ ఫెర్టిలిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య థామస్ ఎం.డి హెూగి తెలిపారు. ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ , బయోటెక్నాలజీ విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యునిగా ఆచార్య రామ రాజు ఉన్నారు. జర్మనీలోని మెర్క్ ఇంజర్నేషనల్ సంస్థ కార్యాలయంలో 'ఇంపాక్ట్ ఆఫ్ గాండో్ట్రోఫిన్ పోలి మార్ఫిస్ ఆన్ ట్రీట్‌మెంట్ ప్రొటోకాల్ ఇన్ ఫెర్టిలిటీ' అంశంపై జరిగిన అడ్వయిజరీ బోర్డు సమావేశంలో ఆచార్య రామరాజు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రామరాజును హ్యూమన్ జెనిటిక్స్ విభాగ బిఓఎస్ చైర్మన్ ఆచార్య జి.సుధాకర్, ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య పి.బాబి వర్ధన్, జర్నలిజం విభాగ ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి తదితరులు అభినందించారు.

## దేశవ్యాప్త మెగా సర్వీస్ క్యాంప్ ప్రారంభించిన టాటా మోటార్స్




విశాఖపట్నం: టాటా మోటార్స్ తన వినియోగదారుల కోసం భారతదేశ వ్యాప్తంగా 400కు పైగా నగరాల్లో 650 పైగా వర్క్ షాప్లో మెగా సర్వీస్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రక టించింది. ఈ దేశవ్యాప్త సేవా ఆఫర్ ప్రస్తుతమున్న టాటా మోటార్స్ కస్టమర్లందరికీ నవంబర్ 30 వరకు అధీకృత డీలర్ల వద్ద లభిస్తుంది.

మెగా సర్వీస్ క్యాంప్ తన వినియోగదారులకు ఉచిత సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీ, కార్ టాప్ వాష్, ఒరిజినల్ విడిభాగాలు, ఆయిల్, ఉపకరణాలు, లేబర్ ఛార్జీల పై 10 శాతం వరకు తగ్గింపు వంటి సేవలను అంది స్తుంది. వినియోగదారులు తమ టాటా కార్లపై విలువ ఆధారిత సేవలు, వాహన బీమా, ఎక్స్చేంజ్ ఆఫర్లపై ఉత్తేజకరమైన ఆఫర్లను పొందవచ్చు. ఈ ఉత్తేజకరమైన సేవా కార్యక్రమం గురించి టాటా మోటార్స్ సీనియర్ జనరల్ మేనేజర్ అండ్ కస్టమర్ ఆర్ హెడ్ సుభాజిత్ రాయ్ మాట్లాడుతూ మునుపటి మెగా ప్రచారాలు విజయవంతం అయిన తరువాత, టాటా మోటార్స్ సర్వీస్ బ్రాండను మెరుగుపరచడం, వినియోగ దారులతో విలువైన సంబంధాన్ని కొనసా గించడం ఈ సంవత్సరం ఎడిషన్ లక్ష్యం, మా వినియోగదారులకు స్థిరమైన మద్దతు అందించడం, మా బ్రాండ్ పట్ల ప్రశంసలను వేడుక చేసుకోవడాన్ని ఈ ప్రయత్నం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. టాటా మోటార్స్ గత సంవత్సరం అనేక కొత్త, పరిశ్రమలోనే ప్రముఖమైన సర్వీస్ కార్యక్రమాలను ప్రారంభించింది.

## అన్యమత ప్రచార వాహనాలు రత్నగిరికి ప్రవేశంపై బీజేపీ అభ్యంతరం

అఅన్నవరం...తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానం కొండపైకి అధికారుల నిర్లక్ష్యం కారణంగా అన్యమతానికి సంభంధమైన ఆటోలు,ఇతర వాహనాలు యద్దేచ్ఛాగా ప్రవేశిస్తున్నాయని వాటిపై తక్షణం స్పందించి టోల్ గేటు వద్ద భద్రత పెంచి వాటి రవాణా నిలుపుదల చేయడంతో పాటు కొండపైకి వచ్చిన అన్యమత వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శంఖవరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పడాల.నాగు వాట్సాప్ ద్వార ఎండోమెంట్ డిసిని మరియు ఇఓ వేంద్ర. త్రినాదరావు,ఎసి రమేష్ బాబులకు పిర్యాదు చేశారు. ఈ విషయం పై ఈఓ స్పందిస్తూ సిబ్బందిని మరింత అప్రమత్తం చేసి అన్యమతానికి సంబందించిన వాహనాలను కొండపైకి రాకుండా చర్యలు చేపడతామని తెలిపారని బీజేపీ మండల ప్రదాన కార్యదర్శి నాగు తెలిపారు.

## సంగివలసవద్ద చిల్డ్రన్ పార్క్‌ప్రారంభం

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం: సంగివలస హైవే వద్ద రూ. 2.25 కోట్ల తో ఛిప్పాడ దివీస్ లేబరరీటరీస్ నిర్మించిన చిల్డ్రన్ పార్క్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ సంస్థ గతంలో భీమిలి నియోజకవర్గ ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా తగరపువలస దగ్గర సంగివలసలో కొండప్ప చెరువును రూ. 3.50 లక్షల తో కొండప్ప చెరువు పునరుద్ధరణ,నిర్మాణ పనులకు, చిల్డ్రన్ పార్క్, పార్క్ లో ఎల్ ఇ డి లైట్లు తదితరవి కల్పించడం హర్షించవలసిన విషయమని అన్నారు. భవిష్యత్తు లో దివీస్ సంస్థ యాజమాన్యం మరిన్ని కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దీవిస్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్. రావు,ఎం వరహలరెడ్డి, సి.ఎస్.ఆర్.టీం. ఈ.ఎస్,నాగరాజు, సురేష్ కుమార్,వైసిపి నాయుకులు పెదబాబు, ఎ.రామునాయుడు, జీరు.వెంకటరెడ్డి, ఎ.మంగరాజు, ఎస్ కరుణాకర్ రెడ్డి, చెల్లూరి.గౌరినాయుడు, ఎ.మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యంగుల తల్లిదండ్రులకు ఫిజియోథెరపీ పై అవగాహన

స్థానిక మండల పరిషత్ కార్యలయం ఆవరణ లో ఉన్న భవిత కేంద్రం లో దివ్యంగుల తల్లిదండ్రులకు ఫిజియోథెరపీ సేవల పై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిదిగా ఎం ఇ ఓ కె ఎ బాలమణి పాల్గొని మాట్లాడుతూ ఫిజియోథెరపీ చికిత్సను సహిత విద్యలో ఒక బాగం చెయడం ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ,వైకల్పాల కారణంగా తమ దైనందిన కార్యక్రమాలను స్వయంగా చేసుకోలేక ఇంటికో మంచానికో పరిమితం అవుతుంటారని ఇటువంటి పిల్లలకు వైకల్యం నుంచి ఉపస మనం కలిపించి వారి కార్యక్రమాలువారె చేసు కొనేలా చేయడానికి ఫిజియోథెరపీ చాలా ముఖ్య అవసరమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో ఫిజియోథెరఫీస్ట్ టి రమేష్, ఐ ఇ ఆర్ టి లు కేజియా కుమారి, ఎస్ ఎస్ ఎస్ కుమారి, దివ్యంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### ప్రధాని ప్రసంగంపై

## జగన్, వైసీపీ నేతలు ఎలా స్పందిస్తారో?: పవన్



హైదరాబాద్: మన నుడి.. మన నది పేరుతో మాతృభాష, నదుల పరిరక్షణ కోసం ఉద్యమం ప్రారంభించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలుగు మీడియంను రద్దు చేసిన ఏపీ ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకువడడానికి ఎలాంటి అవకాశం వచ్చినా వదిలి పెట్టడం లేదు. మాతృభాషను కాపాడుకోకుండా ఎంత అభివృద్ధి చెందినా.. అది అభివృద్దే కాదని, ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్‌లో చెప్పడంపై పవన్ స్పందించారు. మోదీ ప్రసంగంపై సీఎం జగన్‌తోపాటు, వైసీపీ నేతలు ఎలా స్పందిస్తారో చూడాలని ఉందని ఆయన ట్వీట్ చేశారు.

మోదీ చేసిన ప్రసంగానికి సంబంధించిన పేపర్ కటింగ్‌లను పవన్ పోస్టు చేశారు. ఏపీలో మాతృభాష తెలుగును ఒక సబ్జెట్టుగా మాత్రమే ఉంచి.. ఇక పూర్తిగా ఇంగ్లీషు మీడియంను మాత్రమే కొనసాగించాలని ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లీష్ మీడియంను ఎవరూ వ్యతిరేకించడం లేదని, దీని కోసం తెలుగు మీడియంను రద్దు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం ఇవేమీ పట్టించుకోవడం లేదు.

# విశాఖ సమగ్ర అభివృద్ధికి దృక్పధ ప్రణాళిక

### విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: దృక్పధ (పెరెస్పెక్టివ్ ప్లాన్ ) ప్రణాళిక విశాఖ సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పేర్కొన్నారు. విఎంఆర్డిఏ కార్యలయం లో సోమవారం పెరెస్పెక్టివ్ ప్లాన్ పై బిల్డర్లు, డెవెలపర్లు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రేసెంటేషన్ ద్వారా వివరించారు. తొలుత ఛైర్మన్ మాట్లాడుతూ విశాఖపట్నం లో పరిశ్రమలు, పెట్టుబడులు, ఐ.టి, విద్య తదితర రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, వాటికోసం ఒక దృక్పధ ప్రణాళిక అవసరమని, అందుకోసమే విఎంఆర్డిఏ ద్వారా ప్రణాళికలు తయారుచేయడం జరిగిందని తెలిపారు. 2051 వరకు తయారు చేసే ఈ దృక్పధ ప్రణాళికలో అన్ని విషయాలను పొందుపరచడం జరిగిందని, మేధావులు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినుధుల సలహాలు, సూచనలను కూడా ఇందులో పొందుపరచడానికే అందరి తో సమావేశాలు ఏర్పాటు చేసున్నామని అన్నారు. విశాఖ వాసులుగా విశాఖ సమగ్రాభివృద్ధికి మీరిచ్చే సలహాలను స్వీకరిస్తా మని, వాటితో మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గత మాస్టర్ ప్లాన్ 2021 తో ముగుస్తుందని, 2020 నాటికే ముసాయిదా ప్రణాళిక తయారు చేస్తామని, అందరికి ఆమోదయోగ్యంగా తుది ప్రణాళిక తయారవు తుందని, నిర్మాణాత్మకమైన సలహాలన్నిటిని స్వీకరిస్తామని తెలిపారు. విఎంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించడమ్ లో మేధావులంతా భాగస్వాములు కావాలని కోరారు. అందరి సలహాలు, సూచనల కోసం ఒక వెబ్సైట్ ను కూడా ఉంచామని, మౌఖికంగా, రాత పూర్వకంగా కూడా స్వీకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం విశాఖపట్నం ముఖ్య కేంద్రమైందని, అందరి చూపు ఇక్కడే ఉందని, అందుకు తగ్గట్టుగా మన ప్రణాళికలు ఉండాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ తయారీ కి ఈ పెరెస్పెక్టివ్ ప్రణాళిక ఒక మాతృక వంటిదని, దీని నుండే మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్ తయారవుతాయని అన్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫుటించేలా తుది ప్రణాళిక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో లీ అసోసియేట్ సంస్థ ప్రతినిధులు, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ , ఏ.పి.చాంబర్ ఆఫ్ కామర్స్, ఇంటాక , ఏ.పి. చాంబర్స్ ప్రతినిధులు, పలువురు ఆర్కిటెక్ట్ లు, స్వచ్చంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో ఒక విద్యార్థికి అమ్మఒడి పథకం



పెందుర్తి : ఒకే ఇంట్లో ఒక విద్యార్థికి అమ్మ ఒడి పథకం మిగిలిన విద్యార్థికి కాలర్ షిప్ లు ఇవ్వరని వస్తున్న ఉదంతంపై జూనియర్ కాలేజీ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనిలో భాగంగా పెందుర్తి లో ఉన్న శ్రీ బాలాజీ జూనియర్ కళాశాల, శ్రీ గురు శ్రీ గురు శ్రీ గురు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇప్పటివరకు కుటుంబంలో ఎంతమంది ఉన్న చదువుకున్న ప్రభుత్వం స్కాలర్షిప్ల మంజూరు చేసేది అన్నారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకానికి ఒక ఇంట్లో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది అని ప్రచారం జరగడం మిగిలిన విద్యార్థికి స్కాలర్షిప్ లు ఆగిపోతాయని ప్రచారం జరగడంతో ఈ రెండు కళాశాల విద్యార్థులు ఆందోళన చెంది ప్రభుత్వం ఈ పథకానికి స్కాలర్షిప్ కి పథకానికి లింకు పెట్టి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పెందుర్తి బాలాజీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 2019 2020 సంవత్సరాలలో ఇప్పటి వరకు స్కాలర్షిప్పులు ప్రభుత్వం 50 శాతం మందికే రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేసిందని అన్నారు మిగిలిన 50 శాతం బకాయిలు ఉండిపోయాయని అన్నారు ఇది ఇలా ఉండగా ఈ ఏడాది నుంచే ప్రభుత్వం అమ్మ ఒడి పథకం ప్రారంభించడంతో మంజూరు మంజూరు కావలసిన స్కాలర్షిప్పులు పాత స్కాలర్షిప్పులు రావు అని ప్రచారం జరగడంతో పేద విద్యార్థులు అందరూ ఆందోళన చెందుతున్నారు అని అన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్న వాళ్ళందరూ చదువుకోవడానికి ఆర్థికంగా చేయూత ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

**CHANGE OF NAME**
Forwarded I, KAYALA LAXMI ANASUYA (Old name) W/o. KAYALA SURA REDDY, R/O. 50-39-8/3/2, TPT COLONY, SEETHAMMADHARA, VISAKHAPATNAM-530013 changing my name from KAYALA LAXMI ANASUYA (Old name) to **KAYALA LAKSHMI ANASUYA** (NEW NAME), henceforth I am being called as **KAYALA LAKSHMI ANASUYA** (NEW NAME) For all purposes.

**28 వరకూ టీడీపీ కమిటీల ఎంపిక**

కోటవురట్ల : ఈ నెల 25 నుంచి 28 వరు టీడీపీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు లాలం కాశీనాయుడు తెలిపారు. కోటవురట్లలోఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో టీడీపీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటిని నిర్వహించడానికి నాలుగు బృందాలను ఏర్పాటు చేశారన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన పలు శైవ క్షేత్రాలు



మార్మోగిన శివనామస్మరణ



పైడిపాల వామలింగేశ్వరాలయంలో భక్తుల పూజలు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని పలు శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. సోమవారం కార్తీక మాసంలో వచ్చే చివరి సోమవారం కావడంతో భారీగా భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. మండలంలోని పైడిపాల వామ లింగేశ్వరాలయం, గిడుతూరు గంగాధరేశ్వరాలయం, పోచినపెద్ది అగ్రహారం ఉమాఅమృతేశ్వరాలయాలకు ఉదయం నుంచే భక్తులు తాకిడి అధికంగా ఉండడంతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. పైడిపాల ఆలయంలో మహిళలు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి, మొక్కులు చెల్లించుకున్నారు. శివునికి ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. భారీగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసర ప్రాంతమంతా జనసందోహంగా మారింది.

## మరిడమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించిన జిల్లా జడ్జి గోపిచంద్



పెద్దాపురం : స్థానిక మరిడమ్మ అమ్మవారిని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపిచంద్, కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. కార్తీకమాసం కావడంతో ఆయన కుటుంబ సమేతంగా పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దర్శనంతో పాటు సామర్లకోట భీమేశ్వర దేవాలయంలో ఈశ్వర దర్శనం, తిరుపతి పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయాలను దర్శించి ఆశీర్వాదం పొందారు. అదే సమయంలో పెద్దాపురం మరిడమ్మను కూడా దర్శించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈయన వెంట స్థానిక కోర్కుట న్యాయమూర్తి టి.జ్యోస్నదేవి, దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, అదనపు ఎస్ఐ కిషోర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య పితామహుడు

# హెచ్ సి బక్ ఘన నివాళి

*- శ్రీకాకుళం జిల్లా సమగ్ర శిక్ష అభియాన్*

*- ఒప్పంద , పొరుగు సేవల అధ్యక్షులు గుండ బాల మోహన్*



శ్రీకాకుళం : గ్రామీణ మండలంలో పాత్రునివలస గ్రామంలో సోమవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా ఒప్పంద, పొరుగు సేవల వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గుండ బాల మోహన్ భారతదేశ వ్యాయామ విద్య పితామహుడైన హెచ్ సి బక్ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సి బక్ నవంబర్ 25 , 1884లో అమెరికా దేశంలో లివర్పూల్ పట్టణంలో జన్మించారు, చిన్నప్పట్నుంచి క్రీడలు అంటే ఇష్టమని అని కొనియాడారు, ఆయన ఆటల్లో పాఠశాలలో ,కళాశాలలో క్రీడల్లో ముందుండే వారని తెలిపారు, అయితే ఆయన అక్కడ వ్యాయామ విద్యను అభ్యసించి. భారతదేశంలో మదరాసులో వై.యం.సి.ఏ కళాశాలలు స్థాపించి వ్యాయామ విద్యను మొట్టమొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టిన ఘనత ఆయనదేనని కొనియాడారు, ఇతను మద్రాసు ఒలంపిక్ కార్యదర్శిగా కూడా పనిచేశారు, వ్యాయామ విద్య ప్రతిష్ట పరచడానికి చేసిన కృషి ఎనలేనిది అని తెలిపారు, అప్పట్లో భారతదేశంలో వ్యాయామ విద్య అనేది నామమాత్రంగా ఉండేదని దానిని పూర్తి స్థాయిలో ఆధునీకరించిన ఘనత ఆయనే దేనని తెలిపారు, భారతదేశంలో వై ఎం సి ఏ వ్యాయామ విద్య కళాశాలలో డిప్లమో లు పీజీ కోర్సులు ఈయన ప్రవేశపెట్టారు. ఈయనకు ఘన నివాళి అర్పించిన వారిలో జిల్లా ఒప్పంద, పొరుగు సేవల, కేజీబీవీ,వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సభ్యులు అయినా సిహెచ్ శ్రీనివాస్,ఎల్ డిలేశ్వరావు, రామారావు, అప్పలరాజు, కె నరేష్, బి రమేష్, శేఖర్, లక్ష్మణ్, రవణమ్మ, సన్యాసమ్మ,, ప్రియాంక, రాజేశ్వరి, జాన్ ఈశ్వర్, ఢిల్లీ శ్వరి, భారతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన సంఘం కార్యాలయంలో

# ఘనంగా గిరిజన మండల మహాసభ



అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం హుకుంపేట, మండ లం, సోమవారం హుకుంపేట, గిరిజన సంఘం మండల మహా సభ హుకుం పేట గిరిజనసంఘం కార్యా లయంలో ఘనంగా జరిగింది.ఈ గిరిజన సంఘం మహాసభకు ముఖ్య అతిధిగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్సయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ లో ఉపాధిహామీ పథకంలో అమలైన మరుగుదొడ్లు అవకతవ కలపై సమగ్ర విచారణ జరపాలని, బాద్యు లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేయడమైనది. హుకుంపేట మండలంలోని మంజూరైన తారు రోడ్లు వెంటనే ప్రారంభిం చాలని. మత్యపురం. పాతకోట, భుర్జా, మేరకసింత నుండి జరకొండ మరియు గత్తుంగ్, అవనగిరి రోడ్లు వెంటనే పనులు ప్రారంభిచాలని డిమాండ్ చెయ్యడమైనది. ఈనెల 30 న జారిగే ఐటిడిఎ పాలక వర్గ చమవేశంలో పోడు పట్టాలు, ఏజెన్సీలో ఆగిన రోడ్లు,ఉపాధి అవకతవకలపై,ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి పై చర్చించాలని డిమాండ్ చెయ్యడమైనది. ఈ కార్య క్రమంలో గిరిజనసంఘం రాష్ట్రాకమిటి సభ్యుడు కీల్లో సురేంద్ర, మండల నాయకులు.వి.లక్ష్మణ్, కె.కృష్ణారావు. ఏస్. కొండలరావు. కె.రామారావుతో పాటు మండలంనుండి వివిధ పంచాయితీ నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు అప్పలరాజుపురం టీచర్

చీడికాడ : రాష్ట్రస్థాయి వాకింగ్, ట్రిపుల్ జంప్ పోటీల్లో ప్రతిభ చూపడంతో అప్పలరాజుపురం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు రెడ్డి గంగరాజు జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. శనివారం, ఆదివారం విజయనగరం స్టేడియంలో మాస్టర్ అథ్లెటిక్ ఛాంపి యన్షిప్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో 5 కిలో మీటర్ల వాకింగ్లోనూ, ట్రిపుల్ జంప్లోనూ గంగరాజు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఆయన వచ్చే ఏడాది జనవరిలో కేరళలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొన్నారు.

## ఈనెల 28న శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో

# మహాలక్ష్మి హోమం

ఎస్.రాయవరం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ఈనెల 28న విశాఖ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి ఆధ్వ ర్యంలో సహస్ర పద్మహవనం మహాలక్ష్మి హోమంను నిర్వహి స్తున్నట్లు సంస్థ ప్రతినిధులు అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధిపతి చిట్టూరి వెంకట నరసింహారావు దంపతులచే శ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామికి అష్టోత్తర శత స్వర్ణ నాణేము లతో పూజా కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

## సాయి పూజా ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం : సాయి పూజా ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ, హెల్ప్ ది హెల్ప్ లెస్ సంయుక్త నిర్వహణలో సోమవారం సూర్య బాగ్ లో రక్తదాన శిబిరంను నిర్వహించారు. సుమారు 50 మంది స్వచ్ఛందంగా శిబి రంలో పాల్గొని రక్తదానం చేశారు. సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 27వ వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్ సార థ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రక్త దానం వల్ల మరొక్కరికీ ప్రాణదానం చేసిన వారమౌతామని వానపల్లి రవికుమార్ పేర్కొన్నారు. సరైన సమ యానికి రక్తం అందుబాటులో లేక వందలాది మంది మృత్యువాత పడుతున్నారని అలాంటి వారికి సేకరించిన రక్తం ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి ప్రోత్సహక పత్రాలను అందజేశారు. హెల్ప్ ది హెల్ప్ లెస్ నిర్వా హకుడు ప్రభు దాస్, శ్రీకాంత్, సురేష్, నాయుడు, శ్రీను,శశాంక్,నాని, పాల్గొన్నారు.

## కార్తీకమాస పర్వదినాన దీపారాధన



సీతమ్మధార : సీతమ్మదార శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీకమాస పర్వదినాన దీపారాధన చేస్తున్న పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతులుతో పాటు ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య బలిజ సంఘం

# తృతీయ కార్తీక వన సమారాధన



పెద్దాపురం : సూర్య బలిజ సంఘం తృతీయ కార్తీక వన సమారాధన పెద్దాపురం శ్రీ బచ్చు గురుమూర్తి జ్ఞాన మందిరం లో అత్యంత వేడుకగా జరిగింది. ఈ వన సమారాధన కుస్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, సామర్లకోట సొసైటీ అధ్యక్షులు దవులూరి దొరబాబు, తుమ్మలబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, నెక్కంటి సాయి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కురు పూరి రాజు, రంది సత్యనారాయణ మాజీ కౌన్సిలర్లు కార్తీక వన సమారాధనలో పాల్గొని సామూహిక భోజనం చేశారు. వీరికి సూర్య బలిజ సంఘం అధ్యక్షులు అన్నా బత్తుల అంజిబాబు, సంఘ సభ్యులు కండువాలు కప్పి సత్కా రించారు. ఈ కార్యక్రమంలో కులస్తులు ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా ఆలయ నిర్మాణం కొరకు

# రూ.50 వేల రూపాయలు విరాళం

### బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : నూకాంబికా ఆలయ నిర్మాణం కొరకు 50 వేల రూపాయలు విరాళంగా కమిటీ వారికి బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము అందజేసారు. మండల కేంద్రంలో మేజర్ పంచాయితీలో భాగమైన పెదనాయుడుపాలెం గ్రామ శివారు నూకాంబికా ఆలయ నిర్మాణం కొరకు బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము సోమవారం ఆలయ కమిటీ వారికి 50 వేల రూపాయలు విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో కొటాన వెంకటరమణ, సబ్బవరపు నాగేంద్ర, బర్ల రమణ, బైలపూడి దేముడు బాబు, పోతల అప్పలనాయుడు, సబ్బవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలి



అచ్యుతాపురం : ఉపాధ్యాయుల సమస్యలపై ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 27 న జిల్లా విద్యాశాఖాధికారి కార్యలయం వద్ద జరిగే ధర్నాకు మండలంలో గల ఉపాద్యాయలందరు తరలిరావాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాసురాజు సబ్బారపు నూక రాజు పిలుపునిచ్చారు. సోమవారం యుటిఎఫ్ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు సమస్యల పరిస్కారం కోరుతూ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న

### వైసీపీ సిఇసి సభ్యుడు పైల శ్రీనువాసురావు



పరవాడ: మండలకేంద్రమైన పరవాడలో కార్తీకమాసం 4వ సోమవారం సందర్బంగా శివాలయం దగ్గర భారీ అన్న సమా రాధన కార్యక్రమంన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు హజరై వీళ్ళు చేతులు మీదగా ప్రారంభిం చారు. అనంతరము అతిథిలు మాట్లాడుతూ అన్ని దానాలు కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. నాల్గోవ కార్తిక సోమ వారము రోజున ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడము ఎంతో అనంద కరమనీ విషయమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా కనకారావు, పైల పోతు నాయుడు (పెద్దింటి), బండారు రామారావు, పోతల అప్పల నాయుడు, చుక్క రవి కుమార్, పైల టివి అప్పారావు, గండి ఈశ్వరరావు, ఇల్లపు ప్రవీణ్ గంగాధర్,గండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 927 దరఖాస్తులు



విశాఖపట్నం : సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 927 అర్జీలు వచ్చాయి. సంయుక్త కలెక్టర్ ఎల్ శివ శంకర్, జెసి 2 ఎన్ వి సూర్యకళ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి ఆర్ డి ఓ కె.పెంచల కిషోర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు శ్రీనివాస మూర్తి రంగయ్య దరఖాస్తులు స్వీకరించారు.

## నర్సీపట్నం ఇన్‌చార్జ్ డిఎల్‌పిఒగా వెంకటనారాయణ

నర్సీపట్నం : నర్సీపట్నం డివిజనల్ ఇన్‌చార్జ్ డివిజనల్ పంచాయతీ అధికారిగా పాయకరావుపేట ఈవోఅండ్‌పిఆర్‌డి పి.వెంకటనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి వంగా కృష్ణకుమారి దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో డిఎల్‌పిఒ ఆర్.శిరీషారాణి ఇన్‌చార్జ్ డిపిఒగా నియమితులు కావడంతో డిఎల్‌పిఒగా వెంకటనారాయణను నియమించారు.

## పామాయిల్ రైతులు అధిక దిగుబడికి తగిన సూచనలు పాటించాలి

### రుచి ఇండస్ట్రిస్ డిప్యూటి జనరల్ మేనేజర్ టి.రామకృష్ణ

నాతవరం : పామాయిల్ రైతులు అధిక దిగుబడికి తగిన సూచ నలు పాటించాలని రుచి ఇండస్ట్రిస్ డిప్యూటి జనరల్ మేనేజర్ టి.రామకృష్ణ చెప్పారు. సోమవారం మండలంలో నాతవరం తాండవ రహదారి మార్గంలో ఉన్న పామాయిల్ తోటలను పరిశీలిం చారు. అనంతరం మండలంలో ఉన్న పామాయిల్ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ రైతు ఆశాజనకంగా పంట దిగుబడి పొందాలంటే సకాలంలో ఎరువును వాడాలని, అలాగే నీటిని కూడా సకాలంలో అందించాలన్నారు. గెలలు కోసేటప్పుడు వచ్చే కొమ్మలను చెట్టుకు ఎరువుగా వాడుకోవచ్చునని సూచించారు. మేనేజర్ టి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో 1250 ఎకరాలు పామాయిల్ సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం టన్ను రూ.7620 ఉందన్నారు. ఈ రేటు వ్యత్యాసం జాతీయ మార్కెట్‌ను బట్టి రేటు పెరుగుదల, తగ్గుదల ఉంటుందని చెప్పారు. దీన్ని రైతులు గమనించాలని సూచించారు.

# 15వవార్డులో సమస్యలపై ఎమ్మెల్యే వాసుపల్లి పర్యటన



విశాఖపట్నం : డయల్ యువర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 15వ వార్డు నుంచి వచ్చిన ఫిర్యాదులు నిమిత్తం వార్డులో సమస్యలను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పర్యటించి ముందుగా నెహ్రూ బజార్లో పేరుకు పోయిన చెత్తలను పరిశీలించి వెంటనే జీవీ ఎంసీ అధికారులు ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. నెహ్రూ బజార్ ఎస్సీ కాలనీ నందు సులాభ్ కాంప్లెక్స్‌లో కూలిన గోడను పరిశీలించారు. ఇంజనీ రింగ్ ఇఇకి ఫోన్ చేసి కనీ సం నిర్మించి సంవత్సరం కూడా కాలేదు గోడ ఎలా కూలిపోతుందని ప్రశ్నించారు. వెంటనే గోడ నిర్మించి స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 15వవార్డు ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒనుకొండ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలి

## గిరిజన సంఘం డిమాండ్



అనంతగిరి : లుంగపర్తి పంచాయతీ ఒనుకొండ గ్రామంలో గిరిజన సంఘం నాయకులు మోస్య, కొండలరావు, నాగులు పర్యటన చేశారు. ఈ సంద ర్భంగా గ్రామస్తుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మోస్య కొండలరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరం దాటినా నేటికీ ఒనుకొండ గ్రామం అభివ ృద్ధి చెందలేదని కారణం రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్లేనని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెట్టువలస నుంచి ఒనుకొండ వరకు రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు సోలార్ విద్యుత్ సరిగా లేదని జలవిద్యుత్ సౌక ర్యం కల్పించాలని కోరారు అనంతరం గ్రామస్తులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమన్న, నాగులు, గ్రామస్తులు గెమ్మెల దేముడు, గెమ్మెల పండన్న, చింత దేముడు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : ప్రతీ ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్ రాజ్ పేర్కొన్నారు. సబ్బవరం మండలంలోని లింగాల తిరుగుడు గ్రామంలోని అతి పురాతన శివా లయం కొండపై స్వయంభువుగా వెలసిని సోమ లింగేశ్వర స్వామికి కార్తీక మాసం నాల్గవ సోమవారంను పురస్క రించుకుని స్వామి వారికి ఉద యం 4 గంటల నుండి పంచా మృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో చెరువులు, గెడ్డలు వద్ద స్నానాలాచరించి అరటి డొప్పల్లో జ్యోతులు వెలిగించి వదిలారు. అనంతరం స్వామిని దర్శించు కున్నారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వా హకులు, అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి స్వామి వారి ఆశీస్సులు ఇచ్చి ప్రసాదాలు వితరణ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లా డుతూ కార్తీక మాసం అత్యంత విశేష వంతమైనది. శివ, కేశవు లిద్దరికీ అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుని భక్తిభావం పెంపొందిం చుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, మళ్ల కోటేశ్వర రావు, మాజీ ఆర్ఈసిఎస్ డైరెక్టర్ సబ్బవరంపు నారాయణమూర్తి, మండల సముద్రం, కర్రి బాబు, గవర శ్రీనువాసరావు, శరగడం రాము, శరగడం అప్పలనాయుడు, ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, ఆలయ చైర్మన్ రాజు, కోటి, దాడి అప్పారావు, తదితరులు ఉన్నారు.

# 19వవార్డులో జోనల్ కమిషనర్ వార్డు పర్యటన



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జోన్-3లో 19వవార్డులో 'జోనల్ కమిషనర్' ఆధ్వర్యంలో వార్డు పర్యటనలో నెహ్రూనగర్, రామ్ నగర్-1, మరియు రామ్ నగర్-2లో తడి-పొడి చెత్తలు సేకరణ తనిఖీ చేయడం, అలాగే 'ప్లాస్టిక్' నిషేధంపై ప్రతి ఒక్క షాపుకి ప్లాస్టిక్ సీల్ మరియు జరిమానా, మలేరియా ఆంటీ లార్వాను తనిఖీ చేయడం జరి గింది. పర్యటనలో పాల్గొన్న జోనల్ కమిషనర్ మరియు ఏపీడీ నాగమణి, వాటర్ సెక్షన్ ఏయూ, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, ఇంజినీరంగ్ ఏయూ, యుజిడి, అలాగే వార్డు సచివాలయం సెక్టరీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, మేస్త్రీలు, ఎస్.అప్పలరాజు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందమంది చంద్రబాబులు ఒక్కటైనా జగన్ ఏమీ చేయలేరు



అమరావతి : అధర్మం, అన్యాయం, దుష్టసంప్రదాయం వీటిని పవన్ కల్యాణ్ కొనసాగిస్తున్నారు. మతం అనేది జీవినవిధానం, దేవుడు భక్తితోపాటు ధర్మం కూడా ఉండాలి. ఎందుకంటే ఈ మధ్యకాలంలో వీరు మాట్లాడుతున్న మాటలు చూస్తే భక్తితో, మతంతో రాజకీయం చేయాలని ఆటలాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ వ్యక్తులు ఎలాంటి వారంటే దైవభక్తి పాపభీతి లేనివారు.అసలు హిందుత్వంపై మాట్లాడే నైతిక హక్కు పవన్ కల్యాణ్ కు ఉందా? ఐదు సంవత్సరాల టిడిపి పాలనను వదిలేసి ఐదునెలలు కూడా కాని మా పరిపాలనపై మాట్లాడే నైతిక హక్కు ఉందా? మీరు అరాచకవాదులుగా తయారయ్యారు.చంద్రబాబు పాలనలో హిందూమనోభావాలను దెబ్బతీసే విధంగా హిందుత్వంపై దాడి జరిగితే ఆరోజు బిజేపి, టిడిపి, జనసేనలు కలసి ఉన్న ప్రభుత్వంలో మాట్లాడలేదు. 40 దేవాలయాలను కూలిస్తే నోరు మెదిపారా? అమ్మవారి దేవస్థానంలో క్షుద్రపూజలు చేస్తే మాట్లాడలేదు.సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చి జిఓ నెంబర్ 76ను అమలు చేయమని ఆదేశిస్తే దానిని అమలు చేయడానికి కనీసం ప్రయత్నించలేదు.సదావర్తి భూములను టిడిపి నేతలు కాజేస్తుంటే మాట్లాడలేదు.పుష్కరాలలో 29 మంది చనిపోయినా,3 వేల కోట్ల రూపాయలు టిడిపినేతలు లూటీ చేసినా మాట్లాడలేదు. ఈరోజు కొత్తగా మేం చట్టం తీసుకురాలేదు.గతంలో ఉన్నవాటినే కొనసాగిస్తున్నాం.హిందూ దేవాలయాలనుంచి వస్తున్న ఆదాయలే కాకుండా మరింత మొత్తాలు వేసి అదనంగా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.పిచ్చివారిలా, ఉన్మాదిలా, అరాచకవాదిలా ప్రవర్తిస్తే కుదరదు. విజ్ఞులైన ఆంధ్రరాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చి ఐదునెలల సమయం కాలేదు.పవన్ కల్యాణ్ గారు మీకు దమ్ముంటే మీరు చేసిన ట్వీట్లపై చర్చకు రావాలని సవాల్ చేస్తున్నాను.ఇలాంటి దేవాదాయశాఖను,హిందూమతాన్ని అడ్డం పెట్టుకుని ఈ సమాజాన్ని రాష్ట్రంలో విడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు.మీకు తెలియకపోతే మీ భాగస్వామిని,మీ దత్తత తండ్రి చంద్రబాబును అడగండి.దేవాదాయశాఖద్వారా కొత్తగా తీసుకువచ్చిన కార్యక్రమం ఏదీలేదు. ఏ ముఖం పెట్టుకుని ఇలా మాట్లాడతారు.ఐరోపా వెళ్లినప్పుడు ఒకలా,హైద్రాబాద్ వెళ్లినప్పుడు మరోలా,విజయవాడ వస్తే ఇంకోలా మాట్లాడతారు.ఇలాగ రకరకాలుగా మాట్లాడి ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు.

కావాలంటే పవన్ కల్యాణ్ ఓ సందర్భంలో ఏ మాట్లాడారో చూడండి అంటూ మల్లాది విష్ణు గారు ఓ వీడియో ప్రదర్శించారు.అందులో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మీకు తెలుసోలేదో నేను సెయింట్ జోసఫ్స్ ఇంగ్లీషుమీడియంస్కూల్ లో చదువుకున్నాను.అందరికి క్రిష్టియానిటి అంటే భయం ఉంటుంది.కాని చాలామందికి తెలియదు.నాకు దేశభక్తి ఓ క్రిష్టియానిటి స్కూల్ నేర్పించింది.నాతో పాటు చదువుకున్న స్నేహితుడు ఇంటర్ మీడియట్ కాగానే ఫాస్టర్ అయిపోయాడు. దేవుడు పిలుపు వచ్చినప్పుడు మనుషులు ఎలా అయిపోతారో తెలుసు.నన్ను బాప్టిస్ట్ చేశాడు.చాలామందికి తెలియంది ఏంటంటే నేను ఇజ్రాయేల్ వెళ్లాను.ఇజ్రాయేల్ లో బెత్లహమ్ వెళ్లాను.జీసెస్ పుట్టింది ఇక్కడే అని చూపారు.జేరూసలేంలో...ఇది చాలా గొప్ప మతం.నాకు అనిపిస్తుంది ఎక్కడెక్కడో విదేశాలనుంచి వచ్చి ఇక్కడ స్ధానికంగా రాగలుగుతున్నారంటే సేవాతత్పరత ఉంది.భగవంతుడి పిలుపులేకపోతే ఇంతమంది మనస్ఫూర్తిగా రాగలుగుతున్నారంటే క్రిష్టియన్ మతంలో సేవాతత్పరత ఉంది.మీకు ఎలాంటి అడ్డంకులు ఉన్నా అండగా నిలబడతా.నా ఇంట్లో కూడా బిడ్డలు ఇద్దరు ఆర్డోడాక్స్ క్రిష్టియన్లు....ఇలా సాగింది ఆయన ప్రసంగం. రాష్ట్రంలో సమాజాన్ని చీల్చాలనే ప్రయత్నం చేస్తున్నారు. .మేం మా ప్రభుత్వం అవినీతి రహితంగా పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలనుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలా చేస్తున్నారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఇసుక,రాజధాని,ఇంగ్లీషు ఇలా ఏమీ లేకపోయినా ప్రజలను మభ్యపుచ్చేందుకు అక్కడ ఏదో జరుగుతుందని చెబుతూ కాలక్షేపం చేస్తున్నారు.ప్రజలు తిరస్కరించినా ఇంటికి పంపినా బుద్ధిరాలేదు.బొండా ఉమ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం.రాజధాని గురించి మాట్లాడే హక్కు లేదు.

వందమంది చంద్రబాబులు ఒక్కటైనా జగన్ ఏమీ చేయలేరు.2014 నుంచి ఎన్నికలవరకు చంద్రబాబు అవినీతిని ప్రజలకు తెలియచేసి మరీ 151 స్ధానాలను జగన్ గారు గెలుచుకున్నారు.

# ప్రమాదానికి అడ్డాగా పెద్దాపురం దర్గాసెంటరు



పెద్దాపురం : పెద్దాపురం పట్టణానికి అత్యంత ప్రధానమైన సెంటరుగా ఉన్న దర్గా సెంటరు ప్రస్తుతం ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారింది. ఈ సెంటరు నుండి కాకినాడ, రాజమండ్రి, కాంద్రకోట, ఆర్.బి.పట్నం మొదలగు నాలుగు దిక్కుల వైపు ప్రయాణినికి సెంటరు. అటువంటి సెంటరులో నిరంతరం వాహనాలు, రద్దీ ప్రజల ప్రయాణాల రద్దీతో కిటకిట లాడుతూ ఉండడంతో, ఆ సెంటరు దాటి రావడం ప్రతి వారికి ఒక వరంగా భావిస్తుంటారు.

అటువంటి సెంటరులో ఒక ట్రాక్టరు రెండు లారీల కంటే ఎక్కువగా పట్టే గడ్డితో సెంటరులో నిలిచిపోవడం కలకలం సృష్టించింది. దానికితోడు ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి కాకి, మరొక వ్యక్తి, అతని ప్రక్కన కూర్చొని సిగరెట్టు వెలిగించడంతో అక్కడ వున్న ప్రజలు భయభ్రాంతులైనారు. ఆ ప్రాంతంలో కనీసం ఒక్క కానిస్టేబుల్ అయన వుంటే కొంత రక్షణ ఉండేదని అంటున్నారు. కావున ఇప్పటికైనా దర్గా సెంటరులో ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించమని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా కార్తీకమాస మహోత్సవములు



అక్కయ్య పాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 38వ వార్డు సత్యనగర్లో ఉన్న శివాలయంలో కార్తీకమాస మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో 38వార్డు అధ్యక్షులు బొడ్డు ఎర్రునాయుడు, యన్.రవికుమార్, ఐ.రవికుమార్, యస్.చంద్రశేఖర్,ఢిల్లీరావు,లోవరాజు,దొరబాబు,వి.అప్పలనాయుడు,సూరిబాబు,శ్యామల,రమణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

12వ వార్డులో...

విశాఖ ఉత్తర నియోజకవర్గం 12వ వార్డు రామకృష్ణ నగర్ శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాస మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో 12 వార్డు అధ్యక్షులు ముత్యం సూర్యారావు,పోతు సత్యనారాయణ,రేవాతి రావు, రవిబాబు,సింగంపల్లి దేముడు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

37వార్డులో..

ఇందిరానగర్2 లో అన్నసమారాధన

విశాఖ ఉత్తర నియోజకవర్గం 37వార్డు ఇందిరానగర్-2,కంచరపాలెం శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పంచరాత్రి మహోత్సవం సందర్భంగా అన్నసమారాదన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముక్య అతిధిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్నప్రసాద వితరణ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు

# బీసీ కార్పొరేషన్ ముఖాముఖికి విశేష స్పందన



ముఖాముఖికి హాజరైన అభ్యర్థులు

మాకవరపాలెం ; మాకవరపాలెం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బీసీ కార్పొరేషన్ రుణాలకు అభ్యర్థు లకు ముఖాముఖి నిర్వహించారు. భారతీయ స్టేట్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీన్ బ్యాంక్‌కు ధరఖాస్తు చేసు కున్న బీసీ అభ్యర్థులకు ఎంపీడీవో అరుణశ్రీ, ఎస్‌బీఐ, ఐవోబీ అధికారు లతో కలిసి ముఖాముఖి నిర్వహిం చారు.

మండలం లోని 25 పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో బీసీ అభ్య ర్థులు అధికంగా ఉండడంతో భారీగా అభ్యర్థులు ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో జన సందోహంగా మారింది. మిగిలిన కార్పోరేషన్‌లకు త్వరలోనే ముఖాముఖి నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారులు చెప్పారు.

# అంతర్జాతీయ బూడకామ్ కరాటీలో చంద్రకళకు ద్వితీయస్థానం

## పలువురు అభినందనలు వెల్లువ



పరవాడ : పరవాడ బాలికోన్నత పాఠశాలలో 9వతరగతి చదువు చున్న బైలపూడి చంద్రకళ 17వ అంతర్జితీయ బడకామ్ కరాటీ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానాన్ని సాధించింది. యు50కేజీ బరువు కేటగిరిలో చంద్రకళ ద్వీతీయ స్థానాన్ని పొందినందుకు గానూ సోమవారము పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.వి. యస్.అర్. కుమారి, వ్యాయమ ఉపాద్యాయుని తులసి సత్య వతి, రాజేశ్వరిదేవి, శాంతిశ్రీ, ఉమాదేవి, నాగమల్లి, పుష్పవల్లి, పద్మ, జ్యోతి, భవాని, ప్రశాంతి, అనురాధ, సాయి, సత్యనారాయణమ్మ ఉపాధ్యా యునీలు మరియు జెడ్పీహెచ్ యస్.బాలుర పాఠశాల ఛైర్మన్ పైల హరేష్ కలిసి చంద్రకళను కోచ్ లోవరాజును అబి . నందించారు.

## 61వ వార్డులోని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



గాజువాక: జోన్-5 జీవీయంసీ 61వ వార్డు లోని పలు సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లా జాయింట్ కలెక్టర్ యల్. శివశంకర్‌కు వినతిపత్రాన్ని జనసేన నాయకులు జగారపు శ్రీను అందజేసారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా వార్డులోని పలు సమస్యలను ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సంధర్భంగా శ్రీను మాట్లాడుతూ గాజువాక కణితి రోడ్డు వంటిల్లు జంక్షన్ నుంచి కొత్త కర్ణవానిపాలెం వరకు రోడ్డు మధ్యలో ఉన్న విధ్యుత్తు స్తంభాలను మార్చుట కొరకు రూ. 28లక్షల రుపాయలు నిధులు ఇస్టిమేషన్ వేయడం జరిగిందని, అయితే ఫైలు ఆగిపోవడంవలన పనులు కొనసాగలేదని, వెంటనే జీవీయంసీ నుంచి నిధులు మంజూరు అయ్యేలా చేసి పనులు ప్రారంభించాలని, అంతేకాకుండా 60అడుగుల రోడ్డు నుంచి ఉడా కాలనీ వరకు ఉన్న గడ్డకు రక్షణ గోడలు నిర్మించి, జెసిబీ దిగటం కొరకు ర్యాంపులు నిర్మించమని కోరుతూ జెసీకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. జెసీ సానుకూలంగా స్పందించారని, సమస్యను పరిష్కరించేవిధంగా అధికారులకు ఆదేశాలను జారీ చేస్తామని కలెక్టర్ అన్నట్లు శ్రీను తెలిపారు.

## విశాఖ పార్లమెంటు సభ్యులు యం.వి.వి.సత్యన్నారాయణకు అభినందనలు



గాజువాక: సెంట్రల్ హౌసింగ్ అర్బన్ ఎఫైర్ కన్సల్టెంట్ కమిటీ మెంబర్‌గా నియమితులైన విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యన్నారాయణను గాజువాక వైకాపా యువనాయకులు తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో జీవీయంసీ 50వ వార్డు నాయకులు, కార్యకర్తలు సోమవారం విశాఖ ఎయిర్‌పోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నిచ్చి అభినందనలను తెలిపారు. ఈ సంధర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ యం.పి సత్యన్నారాయణ సెంట్రల్ హౌసింగ్ అర్బన్ ఎఫైర్ కన్సల్టెంట్ కమిటీ మెంబర్‌గా నియమితులైనందుకు చాలాఆనందంగా ఉందని, ఎం.పి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి సొంతింటి కల నేరవేరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. దేవన్ వెంట 50వార్డు వైకాపా అధ్యక్షులు ధర్మాల శ్రీను, వార్డు వైకాపా మహిళా అద్యక్షురాలు జుత్తులక్ష్మి, మద్దాల అప్పారావు, నగిశెట్టి శ్రీను, ఇరోతీ గణేష్, గౌస్, పాములరాముశాస్త్రీ, తదితర ముఖ్యనాయకులు ఉన్నారు.

## జాతీయ సేవా పథక అధికారులకు అభినందనలు



సింథియా/ములగాడ: జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథక యూనిట్-2 ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవిలు జాతీయ సదస్సులో పాల్గొన్న సంధర్భంగా జాతీయ సేవాపథక అధికారులు, వలంటీర్లు వారికి సోమవారం అభినందనలు తెలిపారు. ఈ నెల 22,23 వ తేదీలలో సెయింట్ జోషెప్ కళాశాలలో "సంక్షేమం పథకాలు అమలు జరుగుతున్న తీరు....సమస్యలు, సవాళ్ళు" అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో భాగ్యలక్ష్మి, అనసూయాదేవి పాల్గొని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం పై అధ్యయన పత్రాన్ని సమర్పించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అట్టడుగు వర్గాలు, మహిళలు, నైపుణ్యం లేని నిరుద్యోగులు ఉపాదిని పొంది వారి జీవితాలను మెరుగుపరుచుకోన్నారని భాగ్యలక్ష్మి, ఉపాది మామీ పథకం ద్వారా గ్రామాలలో మౌళిక సదుపాయాలు పెరిగి, నీటి వనరులు వృద్ది చెద్ది, కాలుష్యం తగ్గి, పౌష్టికాహారం అభించి గ్రామాల అభివృద్ధి జరిగిందని అనసూయాదేవి తన అధ్యయన పత్రంలో పేర్కోన్నారు. ఈ జాతీయ గ్రామీణ ఉపాధి మామీ పథకాన్ని దేశమంతటికి విస్తరింపజేయాలని, ఉపాది సమయాన్ని పెంచాలని, ఉపాది పొందుతున్న వారిలో 35సం.లోపువారికి నైపుణ్యాల శిక్షణ ఇవ్వాలని పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా వీరిని పలు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.

## జిల్లా ఖ్యాతి నిలిపిన బ్రాహ్మణ మహిళా అథ్లెటిక్

కాకినాడ: ఆమె ఒక సాధారణ గృహిణి. అయితే క్రీడల్లో మంచి పట్టు ఉంది. ఒకటి కాదు, రెండు కాదు, నాలుగు పతకాలు సాధించి తూర్పుగోదావరి జిల్లా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసారు.ఆమె అథ్లెటిక్స్ ఆకెళ్ల యశోదాదేవి. దేవాదాయ శాఖలో చింతలూరు నూకాలమ్మ దేవస్థానం ఆలయ ఈవోగా ఏఎస్‌డిజి భాస్కర్ పని చేస్తున్నారు. ఆయన సతీమణి యశోదాదేవి క్రీడల్లో మంచి పట్టున్న గృహిణి.విజయనగరం డిస్ట్రిక్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన 40వ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2019 పోటీల్లో ఆమె పాల్గొన్నారు.వివిధ క్రీడల్లో ప్రతిభ సాధించి అవార్డులు కైవసం చేసుకున్నారు.షార్ట్ పుట్ ఉమెన్ 50 ప్లస్ విభాగంలో రెండో స్థానంలో నిలిచారు.అలాగే జెటి క్రీడా విభాగంలో రెండో స్థానం కైవసం చేసుకొన్నారు. త్రో బాల్‌లో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు.ఆల్ రౌండర్‌గా నిలిచారు.విజయనగరం రాజీవ్ గాంధీ స్టేడియంలో ఈ నెల 23,24లలో ఈ పోటీలు జరిగాయి.ఒక గృహిణిగా ఉంటూ 50వ పడిలో కూడా విశేష క్రీడా ప్రదర్శిస్తున్న యశోద రామచంద్రాపురం శ్రీ బ్రాహ్మణ సుమతి ఘనంగా సత్కరించింది.అదేవిధంగా బ్రాహ్మణ మహిళలకు ఆదర్శంగా నిలిచిన గాయత్రీదేవిని బ్రాహ్మణ ఫ్రెంట్ జాతీయ అధ్యక్షులు కాశీభట్ల సాయి నాధ శర్మ, జాతీయ మహిళా అధ్యక్షురాలు కుమార్ అభినందించారు.

## చోరీ కేసులో 3కార్లు...

**5మోటారు సైకిళ్ళు స్వాధీనం - నలుగురు అరెస్టు**



కాకినాడ: జల్సాలకు అలవాటు పడి దొంగ తనాలకు పాల్పడుతున్న నలుగురు నేరగాళ్ళను అమలాపురం పోలీసులు సోమవారం అరెస్టు చేసారు.ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నయీం అస్మీ మాట్లాడుతూ తూర్పుగోదావరి ముమ్మిడివరం మండలం అనాతవరంకు చెందిన బొక్కా సనీల్ కుమార్,అలియాస్ గౌతం (26),బొక్కానానిబాబు మరో ఇద్దరు బాల నేరస్తులను అమలాపురం ఈదరపల్లి వంతెన వద్ద అరెస్టు చేయడం జరిగిందన్నారు.వీరిలో బొక్కా సునీల్ కుమార్ అమలాపురం ఎస్‌కెబిఆర్ కళాశాలలో డిగ్రీ చదివి ఫెయిల్ అయ్యి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆప్టింగ్ డ్రైవరన్‌గా వెళుతూ అప్పుడప్పుడు తన గ్రామంలో చిన్న చిన్న దొంగ తనాలు చేస్తూ ఉండేవాడన్నారు. జల్సాలకు డబ్బులు సరిపోక ఇంకా పెద్ద పెద్ద దొంగతనాలు చేసి సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో అదే గ్రామానిక చెందిన బొక్కా నాని బాబుఅలియాస్ నాని మరో ఇద్దరు బాలలకు అప్పుడప్పుడు డబ్బులు ఇస్తూ తన కూడా తిప్పు కొంటూ ఉండేవాడు అలా ముగురినీ పిలిచి కార్ల తాళాలు దొంగిలించుకు వస్తే జల్సాలు చేయవచ్చని చెప్పడంతో పలు కార్ల తాళాలు దొంగిలించి ఇవ్వడంతో ఆ కార్లను దొంగతనం చేసేవాడన్నారు.ఈలా 2019 మేలో కాకినాడ గొడారి గుంట శాస్త్రి నగర్‌లో ఒక ఇంటి ఎదురుగా ఖాళీ స్థలంలో పార్క్ చేసిన ఇన్నోవాకారు,అక్టోబర్ నెల చివరి వారంలో రామారావు పేటలో ఐశ్వర్య ఆపార్ట్‌మెంట్ వద్ద పార్క్ చేసి ఉన్న స్విఫ్ట్ డిజైర్,2018లో ఆర్‌ఎంసీ హస్టల్ వద్ద నల్లరంగు బుల్లెట్,కుళాయి చెర్వు దగ్గర పద్మసాయి ఫైనాన్స్ ఎదురుగా పార్క్ చేసిన ఏక్టివా మోటార్ సైకిల్,నల్లరంగు పల్సర్, ఎరుపు రంగు పల్సర్, గ్లామర్ వీటిని మారు తాళాలలో దొంగిలించడం జరిగిందన్నారు,వీటి విలువ రూ30 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఈ కేసు దర్యాప్తు చేసిన అమలాపురం డిఎస్పీ షేక్ మాసూం భాషా, అమలాపురం టౌన్ సిఐ జి.సురేష్ బాబు,ఎస్సై కె.సురేష్ బాబు సిబ్బందిహెచ్‌సీ ఎం.సుబ్బరాజు, కానిస్టేబుళ్ళు ఎం. రమేష్,వి.శీనివాస్,సబ్బార్ హసన్ ,ఎం. హరిబాబు,సిహెచ్.రమేష్ బాబు, హోంగార్డు సత్యనారాయణలను ఎస్పీ అస్మీ అభినందించారు. వారికి నగదు బహుమతి, ప్రసంశా పత్రాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ అంబికా ప్రసాద్ తదితర అధికారుల పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన రత్నగిరి

**- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసిన ఈవో త్రినాధరావు**



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరి కొండపై కార్తీకమాసము ఆఖరి సోమవారం కావున తెల్లవారుజాము నుండే రత్నగిరిపై భక్తుల రద్దీతో కిటకిటలాడింది.కార్తీకమాసము పర్వదినం ఆఖరి సోమవారం కావడంతో సత్యదేవుడ్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అధికారులు ముందు జాగ్రత చర్యగా వ్రతాల టిక్కెట్లు కౌంటర్లు రాత్రి ఒంటి గంట నుంచే తెలిచే విధంగా చర్యలు తీసుకొన్నారు.వ్రతములు రాత్రి ఒంటి గంట నుండే ప్రారంభించారు.స్వామివారి దర్శనములు ప్రారంభం అయ్యాయి.అదేవిధంగా తెల్లవారుజాము నండి తూర్పు రాజగోపురం ఎదురుగా ఉన్న రావిచెట్టు వద్ద భక్తులు ప్రదక్షిణలు చేసి రావిచెట్టుకు దూప,దీప నైవేద్యములు సమర్పించి తమ మ్రొక్కులు తీర్చుకున్నారు.శ్రీ స్వామివారి ఉచిత దర్శనానికి రెండు గంటలు,శ్రీఘ్ర దర్శనానికి గంట సమయము పట్టింది.రత్నగిరికి వచ్చే భక్తుల కోసం నిత్య అన్న ప్రసాద పథకం ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు పులిహోర,దద్దోజం పంపిణీ చేసారు.స్వామివారి దర్శనమునకు వెళ్లే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగిన ఏర్పాట్లు చేసారు.

## కలపాకలో నవశకంపై ఇంటింటా సర్వే



పరవాడ: రాష్ట్రప్రభుత్వము ప్రవేశపెట్టిన నవశకం కార్యక్రమంపై సోమవారము పరవాడ మండలము కలపాకగ్రామంలో ఇంటింటా సర్వే చేపట్టారు.ప్రతిఇంటివద్దకు వెళ్ళి వాలెంటీర్లు సర్వేనిర్వహించారు. ఈసర్వే ప్రకారమే నవశకంలో గల కార్డులు అన్ని లబ్దిదార్లుకు చేకురూ తాయనీ అదికార్లుతెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ కోటేశ్వరావు, ఎమ్ పిడిఒ కరుణాకుమారి,విద్యాశాఖా అదికారణి సునీత, పంచాయితీ విస్తరణా అదికారణి పద్మజ, పంచాయితీ కార్యదర్శి సుభాష్ మరియు గ్రామ వాలెంటీర్లు తథితర్లు పోల్గోన్నారు.

## ప్రతిభ కనబరిచిన కాకినాడ ఆదిత్య సి.ఎ అకాడమి విద్యార్థులు



కాకినాడ: స్థానిక ఆదిత్య సి.ఎ అకాడమి విద్యార్థులు పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన దిశ -2019 పోటీలలో అన్ని విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచినట్లు ఆదిత్య సి.ఎ అకాడమి డైరెక్టర్, ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియ జేశారు. వ్యాపార, వాణిజ్య మార్గాల అన్వేషణలపై దిశ-2019 కార్యక్రమం శ్రీ ప్రకాష్ సినర్జి ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జరిగిన వివిధ పోటీలకు ఆదిత్య సి.ఎ అకాడమి విద్యార్థులు రెండు టీములుగా పాల్గొని ఓవరాల్ చాంపియన్స్‌గా ప్రథమ స్థానం లో నిలిచారు. గత మూడు సంవత్సరాలుగా వరుసగా చాంపియన్స్ గా నిలిచిన విద్యార్థులు ఈ ఏడాది కూడా దిశ-2019 లో కూడా చాంపియన్ షిప్ సాధించడం విశేషం. ప్యానల్ డిస్కషన్ విభాగంలో రాజశ్రీ రెడ్డి, అనూషామాలికా, టాప్ యువర్ ట్రేడ్ విభాగంలో వి. స్పందన, యాడ్ మేకింగ్ విభాగంలో కుషాల్ మెహతా, ఎన్.శ్రీజా ఎస్. హసిని, పి.అమితాల బృందం ల, క్విజ్ పోటీలో ఎమ్‌డి. మోనా అరోజా, ఎమ్.డి. ఖమర్ ఫర్హత్, ఆర్.రాజ్యలక్ష్మి ల బృందం, మేక్ ఇట్ & మార్కెట్ ఇట్ విభాగంలో అదితి జైన్,సి.హెచ్. జ్యోత్స, పెప్ అప్ పోస్ట్ విభాగంలో కె. ఆకాంక్ష విజయం సాధించి, ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందుకున్నారు.అన్ని విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్స్ దిశ-2019 గా నిలిచి ప్రథమ బహుమతి 10,000 , నాలుగవ బహుమతి 5000 రూపాయల నగదు బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆదిత్య సి.ఎ అకాడమి డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు మాట్లాడతూ ఈ విధమైన సదస్సులలో పాల్గొనడం వలన నేటి వ్యాపార వాణిజ్య రంగాలలో విద్యార్థులు చురుకుగా దూసుకుపోయి విజయం సాధించడానికి కావలసిన అవగాహన ఏర్పడు తుందని అన్నారు. ఆదిత్య విద్యార్థులు చదువుతో పాటు ఈ విధమైన పోటీలలో ముందుంటారని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ ఎన్.శేషా రెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణదీపక్ రెడ్డి ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు , ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, ఆదిత్య సి.ఎ అకాడమి ప్రిన్సిపాల్ పి.నాగేంద్ర శ్రీనివాస్ అధ్యాపకులు డా॥ అన్సర్ అలీ, డా॥హెచ్.డిల్లేశ్వరరావు,బి.శిరీష, తదితర అధ్యాపక బృందం విజేతలను అభినందించారు.

## మత మార్పిడి చట్టంపై కాదు.. సంక్షేమంపై దృష్టి సారించండి

**క్రిష్టియన్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఫోర్స్ -క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం హితవు**




కాకినాడ: మత మార్పిడి చట్టం ప్రవేశ పెట్టాలనే ఆలోచనను విరమించుకొని సంక్షేమం,దేశాభివృద్ధి వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని క్రిష్టియన్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఫోర్స్- క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికింది. తూర్పుగోదావరి జిల్లా తాళ్ళరేవు మండలం కోరంగిలోగల జీవముగల క్రీస్తు సంఘం రెం.దవులూరి పురుషోత్తమ్ చర్చి ఆవరణలో జి.పాల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి కుంచంగి రఘు మాట్లాడుతూ శీతాకాల సమావేశాలలో ప్రవేశ తలపెట్టిన యాంటీ కన్వర్షన్ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో భారత ప్రజలకు తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.దీని వలన దేశ ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ఈ బిల్లు వలన కొన్ని మైనార్టీ ప్రజల మనోభావాలను దెబ్బ తీసేలా ఉంటుందని ఆర్టికల్ 25ను పరిశీలించాలన్నారు.ప్రతి మనిషికీ జన్మతహ: స్వేచ్ఛా- స్వాతంత్ర్యం కలిగి ఉన్నార న్నారు.ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు స్వీకరించ వచ్చని భారత రాజ్యాంగం చెబుతున్నద న్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రం ఎందుకు ఉల్లంఘిస్తున్నారో, అభ్యంతరాలు కల్పిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఒకప్పుడు హిందూ, ముస్లీంల భావన ఎక్కువగా ఉండేదని ఇప్పుడు క్రైస్తవుల మీద దృష్టి పెట్టారన్నారు. క్రైస్తవుల ఆర్థిక మూలాల మీద ఎఫ్‌సిఆర్‌ఏ విదేశాల నుండి కొన్ని స్వచ్ఛంద సంస్థలకు వస్తున్న సహాయాన్ని కూడా నిలిపివేయాలని, వారి వార్షిక ఆదాయాన్ని ప్రతి ఏటా చూపించాలని సేవాసంస్థలపై నిబంధనల పేరుతో ఖఠినమైన ఆంక్షలు విధించడం దారుణమన్నారు.మోదీ పాలనలో భారతీయ జనతా పార్టీ క్రైస్తవులను,మైనార్టీలను అణచివే యాలని ఎన్ని జీవోలు ,బిల్లు ప్రవేశ పెట్టినా ఏమీ చేయలేరన్నారు.అణచి వేయాలని చూసే కొలదీ క్రైస్తువుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంద న్నారు.దీనికి అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘర్‌వాపసీ పేరుతో క్రైస్తవులను హిందువులుగా చేసే సనాతన ధర్మాన్ని, మనువాద భావజాలాన్ని తీసుకురావాలనే ఉద్దేశ్యం మానుకోవాకోవాలని హెచ్చరించారు. అధికారం ఉంది కదా అని ఏక పక్ష నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వంలో భాగమైన మైనార్టీ ప్రజలను గుర్తించి, క్రైస్తవులకు వ్యతిరేకంగా ఏ చట్టం తెచ్చినా మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుదని ఆయన ప్రధాని నరేంద్ర మోదీకి,కేంద్ర నాయకులకుమితవు పలికారు.

ఈకర్యాక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాకిలేటి రవీంద్రకిషోర్,క్రైస్తవ సేవలుకు రెవ.జోసఫ్ ఆర్ఎఫ్‌పి అధ్యక్షులు మీరా యేసుదాసు, డి.సుధాకర్,పందిరి షెడ్రక్ ,హనీ జాన్సన్,,టిజి గ్రేస్‌పాల్, డా.కె.ధనరాజ్,ఎస్ రఘుయేలు,సునీల్ శాస్త్రి, తదితర క్రైస్తవ నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అల్లిపురం నేరెళ్ల కోనేరు శ్రీశ్రీశ్రీ సిరివినాయక ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవ మహోత్సవాల సందర్భముగా వినాయకునికి ఘనం పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీ ఎం ఆర్ డీ ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరై స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించడం జరిగింది.

## అక్రమ కట్టడాలపై తహశీల్దార్‌కు ఫిర్యాదు



పరవాడ:మండలకేంద్రమైన పరవాడ కొత్త కోలనీలో గల సర్వే నెంబర్ 1లో గత కొంతకాలంగాఅక్రమకట్టడాలు జరుగుచున్నాయనీ పరవాడ గ్రామానికి చెందిన పైలచినఅక్కునాయుడు సోమవారము తహశీల్దార్ పొన్నాడ వెంకట లక్ష్మి నరశింహగంగాదర్ రావు కు పిర్యాదు చేసారు.అనంతరము పిర్యాదుదారుడు చినఅక్కునాయుడు మాట్లడుతూ పరవాడ న్యూకోలనీలో గల సర్వే నెంబర్ -1లో కొంతమంది అక్రమకట్టడాలు చేపడుతున్నారనీ వీటికి రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయనీ విమర్శిం చారు.ఇప్పటికైనా రెవిన్యూ అదికారులు స్పందించి అక్రమ కట్టడాలును తొలిగించి ప్రభుత్వ భూమిని కాపాడాలనీ కోరారు.ఈ పిర్యాదు చేసినవారిలో పైలరామచంద్రరావు, పైలసీతారామ్ ,వర్రిహరి, పైలబుజ్జి, గణపర్తి ఈశ్వరావు తదితర్లు కలరు.

## ప్రశాంతి పాలిటెక్నిక్ క్రీడా మైదానంలో త్రోబాల్ క్రీడా శిబిరం



అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో జరగుతున్న త్రోబాల్ క్రీడాశిబిరాన్ని సోమవారం జిల్లా యువజన సర్వీసుల సీఈఓ శీనివాసురావు సందర్శించారు . ఈ సందర్బంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ 28 న ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటిలలో ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు .ఆయనతో పాటు ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ ఉన్నారు.

## ఇళ్లు నిర్మించుకోనివ్వండి మహాప్రభో



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో ఉప్పూడి గ్రామంలో గత యాభై సంవత్సరాల క్రితం నాటి నుంచి తల దాచుకుని 3-4 నంబరు గల ఇంటి లో నివాసం ఉంటున్నామని.పాత ఇళ్లు పాడు పాడుపడడంతో విప్పి కొత్త ఇళ్లు నిర్మించుకునే సందర్భంలో మమ్మల్ని పోలీసులు తీసుకు వెళ్లారని బాధితులు భాగ్యలక్ష్మి వాపోతున్నారు. పాత ఇల్లు విప్పగానే కొత్త ఇల్లు నిర్మించుకునే సందర్భంలో కొందరు ఇది మాది అంటే. మేము న్యాయం కోసం న్యాయ స్థానానికి వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నా సరే పోలీసులు మమ్మల్ని కాట్రేనికోన పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## సత్యదేవుని నమూన ఆలయం వద్ద లారీ బోల్తా



అన్నవరం తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్థానిక వై జంక్షన్ వద్ద ఉన్న సత్యదేవుని నమూన ఆలయం వద్ద విశాఖపట్నం షిప్ యార్డు కు నర్సాపురం నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న రొయ్యల లారీ డివైడర్ను ఢీ కొట్టి ప్రమాదానికి గురైంది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. డ్రైవర్ నిద్ర మత్తే ప్రమాదానికి కారణం అని తెలుపుచున్నాను.

# బాస్కెట్‌బాల్ పోటీలకు సర్వం సిద్ధం!



## నేటి నుండి, బాస్కెట్ బాల్ పోటీలు
## యానాం చేరుకున్న వివిధ రాష్ట్రాల క్రీడాకారులు
## అండర్ 19 టీమ్ ఎంపికకు యానాం కేంద్రం
## విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
## క్రీడల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షణ

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైనా యానాం నియోజకవర్గం మరో జాతీయ స్థాయి క్రీడాపోటిలకు వేదికైంది. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియాంలో పుదుచ్చేరి ఆరోగ్య, క్రీడాలశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో మంగళ వారం నుండి30వ తేది వరకు 66వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్‌బాల్ చాంఫియాన్ సిప్ పోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లును సిద్ధంచేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ స్టేడియంలో భారీ బల్బులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఒక ప్రక్క ఇండోర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్ కోర్టులను తయార RSK (G) - చేస్తుండగా మరో ప్రక్క బాలయోగి స్టేడియంలో స్టాల్స్ క్రీడాకారులకు సంబందించి వివిధ రకాల ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఉదయం 9గంటలకు 29 జట్లతో బాలయోగి స్టేడియంలో ప్రారంభవేడుకలకు నిర్వహించనున్నారు. 30న ముగింపు వేడుకలు నిర్వహించనుర్నారు. అదేవిదంగా 29న క్రీడాకారులకు ప్రత్యేక విందును ఇవ్వటం జరుగుతుందని పుదుచ్చేరి ఆరోగ్య, క్రీడాశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. పోటీలను పర్యవేక్షం చేందుకు నేషలన్ స్కూల్ గేమ్సే జాయింట్ సెక్రటరీ, అబ్జర్వర్ తన పుక్ ఛటర్, పుదుచ్చేరి విద్యాశాఖ డైరెక్టర్ పీటీ రుద్రగౌడతో పాటు ఐదుగురు అంతర్జాతీయ రిఫరీలు, నేషనల్ టీంను ఎంపిక చేసేందుకు ఎంపిక కమిటీ యానాం రానుంది. అవశ్రీ ఏ ర్పాట్లపై సమీక్షా సమావేశం.... ఈ సందర్భంగా ఏర్పాట్లపై విద్యాశాఖ ప్రతినిధులతో మంత్రి మల్లాడి కృష్ణారావు సమావేశం నిర్వహించి అధికారులుకు పలు సూచానలు చేశారు. జాతీయస్థాయి క్రీడాపోటీలను విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలన్నారు. ఇందుకు సంబందించి క్రీడాకారులకు కావలసిన అన్ని సౌకర్యాలు, సదుపాయల కాల్పనలో ఇప్పటికే అధికారులకు సూచనలుచేసానన్నారు. ఈ యానాం చేరుకున్నా వివిధ రాష్ట్రల జట్టు... నేటి నుండి ప్రారంభంకానున్న జాతీయ బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాల ఇప్పటికే యానాం చేరుకున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతలనుండి అండర్ 19 బాలుర విభాగంలో పోటీలు నిర్వహించడమే కాక కొండా భారతదేశం అండర్ 19 టీమ్ ను కుడా ఇక్కడే ఎంపిక చేయ్యడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు సంబందించి కమీటి ప్రతినిధులు యానాం వస్తున్నరని తెలిపారు. పాఠశాలలో క్రీడాకారులకు వసతి, భోజనా సదుపాయం తదితర ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు.



# దక్షిణ మండల పోటీలకు గీతం వాలీబాల్ జట్టు




సాగర్‌నగర్ : మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో ఈనెల 26నుంచి 30వ తేదీ వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాలు పురుషుల వాలీబాల్ పోటీలలో పాల్గోనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా ఎల్.లక్ష్మణ్ వ్యవహరిస్తాడని ఆయన పేర్కొన్నారు.

జట్టు సభ్యులు:

ఎల్.లక్ష్మణ్ (కెప్టెన్), కె.రవికిరణ్, జి.ఎస్.ఎస్.చైతన్య యాదవ్, జె.తేజ శాయి, పి.దినేష్, ఎమ్.అరుణ్‌కుమార్, వి.చంద్ర కిషోర్ రెడ్డి, ఆర్. పవన్‌కుమార్, జి.సాయి ప్రకాష్, కె.ఎస్. వెంకట్ చంద్రవేష్, కె. దిలీప్ రెడ్డి, కె.సురేంద్ర వర్మ

గీతం జట్టు ప్రారంభ పోటీలో కారుణ్య విశ్వవిద్యాలయం జట్టుతో తలపడుతుందని జట్టు మేనేజర్ మరియు కోచ్‌గా కూడా వ్యవహరిస్తున్న డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు.

## గవర్నర్ తమిళిసైతో సీఎం కేసీఆర్ భేటీ

హైదరాబాద్ : రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌తో ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ అయ్యారు. కొత్త రెవెన్యూ యాక్ట్, ఆర్టీసీ ప్రైవేటీకరణతో పలు అంశాలపై గవర్నర్‌తో సీఎం కేసీఆర్ చర్చించనున్నారు.



సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ స్వగృహం నందు ఏర్పాటు చేసిన అయ్యప్ప అంబలం పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు. అనంతరం మంత్రికి సన్మానం చేసిన మావూరి వెంకటరమణ. ఈ కార్యక్రమంలో సీ ఎం ఆర్ డైరెక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# 'మహిళలపై హింస' రాష్ట్ర స్థాయి సదస్సు




విశాఖ సిటీ : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విశాఖపట్నంలో విశాలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు ఐద్వా సంయుక్తంగా 'మహిళలపై 20న అ. అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో గృహహింస, కార్యాలయంలో హింస, మహిళలు పిల్లలపై లైంగిక వేధింపులు, సైబర్బెదిరింపు, తెలుగు, హిందీ, ఆంగ్లసాహిత్యంలో చిత్రీకరించిన హింసపై సాంకేతిక సమావేశాలు చర్చించడం జరిగింది. ఈ సదస్సులో మహిళల సమస్యలు, సమస్యలపై దృష్టి సారించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎతీ. ఎస్. శోభారాణి తెలిపారు. సెమినార్ కన్వీనర్ డా కర్రి సుధ సదస్సు యొక్క లక్ష్యాలను వివరించారు. స్త్రీల సమస్యల గుర్నిచిన అవగాహన అందరికి కల్పించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రిన్సిపాల్, ముఖ్య అతిది రాజీవ్ కుమార్ మినా (పోలీసు కమిషనర్, విశాఖపట్నం,) మాట్లాడుతూ స్త్రీలపై హింస జరగన సుఘటనలు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గౌరవ అతది శి.వి గోపీనాథ్, పోలీసు ఇన్స్పెక్టర్, సైబేర్ క్రైమ్, లో జరుగుతున్న మోసాల గురించి వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులు : బిఎన్ ప్రభావతి, రాష్ట్ర అద్యక్షులు, ఐద్వా కార్యక్రమ నిర్వాహకుల ఆర్.ఎన్. మాధవి, ఐద్వా రాష్ట్ర ఉపాద్యక్షులు, విశ్రాంత లా ప్రొపెషర్. యెన్. నిర్మల స్త్రీల హక్కుల సంబందించిన అనేక చట్టాల గురించి వివరించారు. ఉత్తరాంధ్ర, సమన్వయకర్త అజాశర్మ ,మాట్లాడుతూ ' స్త్రీల రక్షణ మన అందరి భాద్యత అని తెలిపారు. జ.ప్రియాంక, పి.మంగమ్మ , డా. గీతాంజలి, డా.పద్మ ప్రియ, డి.అరుణ పద్మ పాల్గొన్నారు.

## మాతా శిశుమరణాలు అరికట్టేందుకే సురక్షిత్ మాతృత్వ ఆస్వాన్



విశాఖ సిటీః నగరంలో సురక్షిత్ మాతృత్వ ఆస్వాన్ (సుమన్) మరియు కార్యక్రమము పై రాష్ట్రస్థాయి కార్యశాలను విశాఖపట్నంలో నిర్వహించడం జరిగినది. పై కార్యక్రమము కమీషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్, కార్తికేయ మిశ్రా, ఐ. ఎ. ఎస్. వారి ఆధ్వర్యములో జరిగినది. దీని ద్వారా రాష్ట్రములో మాతా శిశు మరణాలు తగ్గించుటకు మరియు గర్భిణీలను అత్యంత గౌరవప్రదముగా ఆదరించుటకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించటం జరిగినది. ఈ కార్యక్రమములో వైద్య ఆరోగ్యశాఖ ఆడిషినల్ డైరెక్టర్ డా. గీతా ప్రసాధిని, డా. సావిత్రి, డా. వాణిశ్రీ, రాష్ట్ర ఎన్. హెచ్. ఎన్. ఎం. ప్రోగ్రాం మేనేజర్ కె. అప్పారావు, సి.ఎ. ఒ. ఆర్. గణపతి రావు, విశాఖపట్నం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. తిరుపతిరావు మరియు 13 జిల్లాల ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిగుడిసె దగ్ధం

పెందుర్తి : విశాఖపట్నం జిల్లా పెందుర్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక పూరి గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. పెందుర్తి ప్రశాంతి నగర్ ప్రాంతానికి చెందిన మల్ల సన్యాసిరావు కుటుంబీకులు కూలీ పని చేసుకుంటూ ఈ కమ్మల గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం వీరికి చెందిన లక్ష రూపాయలు విలువచేసే ఆవు అనారోగ్యంతో మృతి చెందింది సోమవారం ఉదయం వీరు నివాసం ఉంటున్న పూరి గుడిసె అగ్నికి ఆహుతి అయింది. దీంతో సన్యాసిరావు కుటుంబం సభ్యులు నిలువ నీడ లేక రోడ్డున పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పెందుర్తి నియోజకవర్గం వైయస్సార్ సిపి నాయకులు దాడి రమణ చిట్టి మల్ల సన్యాసిరావు కుటుంబ సభ్యులను కలసి ఓదార్చి ఐదు వేల రూపాయలు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితులకు హౌసింగ్ కాలనీ మంజూరు చేయిస్తానని దాడి రమణ చిట్టి బాధితులకు హామీ ఇచ్చారు. ఈయన వెంట పలువురు వైయస్ఆర్ సీపీ నాయకులు బాధితులను కలిసారు.



న్యూఢిల్లీ: న్యూఢిల్లీ విడిది గృహంలో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి, లోక్‌సభ సభ్యుడు పి.మిథున్ రెడ్డి

# మిస్సింగ్ మిస్టరీ విషాదంతం

- దీప్తిశ్రీమొగ్గలోనే రాలిన దీప్తిశ్రీ
- మృతదేహాన్ని బయటకు తీసిన ధర్మాడి సత్యం టీమ్



తూర్పుగోదావరి : తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో కనిపించుకుండా పోయిన దీప్తిశ్రీ కథ విషాదాంతమయ్యింది. మూడు రోజుల తర్వాత దీప్తిశ్రీ మూటలో కనిపించింది. ఉప్పుటేరులో గాలింపు చేపట్టిన ధర్మాడి సత్యం టీమ్ సోమవారం మధ్యాహ్నం చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. దీప్తిశ్రీని చంపి మూటలో కట్టి ఉప్పు టేరులో పడేసినట్లు తేల్చారు. డెడ్ బాడీని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. మూడు రోజుల మిస్సింగ్ మిస్టరీ విషాదంగా ముగిసింది.

స్థానికులు, పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. కాకినాడ పగడాల పేటకు చెందిన సత్య శ్యామ్‌కుమార్, సత్యవేణిలకు గతంలో వివాహంకాగా.. దీప్తి శ్రీ సంతానం. రెండేళ్ల క్రితం సత్యవేణి అనారోగ్యంతో చనిపోవడంతో.. శ్యామ్‌కుమార్ శాంతి కుమారిని రెండోపెళ్లి చేసుకున్నాడు.. వారికి మరో 13 నెలల బాబు ఉన్నాడు. రెండో పెళ్లి తర్వాత కూడా శ్యామ్‌కుమార్ కుటుంబం ఆనందంతో ఉంది. మొదటి భార్య కూతురు దీప్తిశ్రీ స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది.
:

మూడు రోజుల క్రితం స్కూల్‌కు వెళ్లిన దీప్తిశ్రీ.. మధ్యాహ్నం నుంచి కనిపించకుండా పోయింది. స్కూల్ దగ్గర బాలిక గురించి ఆరా తీసిన తండ్రి శ్యామ్‌కుమార్.. కూతురు కిడ్నాపైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి రంగంలోకి దిగిన పోలీసులు.. ఓ మహిళ వచ్చి దీప్తిశ్రీని పాఠశాల నుంచి బయటకు తీసుకెళ్లినట్లు గుర్తించారు.

తన భార్య శాంతికుమారిపై భర్త శ్యామ్‌కుమార్ అనుమానం వ్యక్తం చేశాడు. తండ్రి మొదటి భార్య సంతానమైన దీప్తిశ్రీపైనే ఎక్కువ ప్రేమ చూపిస్తున్నాడని భావించిన సవతి తల్లి.. ఆమెను చిత్రహింసలు పెట్టేదట. ఎవరికైనా చెప్తే చంపేస్తానని పాపను బెదిరించిందట. ఓ రోజు బాలిక ఒంటిపై వాతలు పెట్టడంతో.. తండ్రి శ్యామ్ కుమార్ నిలదీశాడు. అదే అనుమానంతో శ్యామ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ కోణంలో దర్యాప్తు చేపట్టారు.

అలాగే దీప్తిశ్రీ కనిపించకుండా పోయిన స్కూల్ సమీపంలోని సీసీ కెమెరాల్లో చిన్నారిని మొహానికి ముసుగు కట్టుకొని కనిపించింది. ఆమె చిన్నారిని తన వెంట తీసుకెళ్లినట్లు గుర్తించారు.. ఇటు భర్త కూడా ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. దీంతో ఆమె చేసిన తప్పును ఒప్పుకుంది. తానే దీప్తిశ్రీని చంపినట్లు చెప్పింది.. పాపను స్కూల్ నుంచి నేరుగా ఇంటికి తీసుకెళ్లి మెడకు టవల్ బిగించి హత్య చేసి.. దీప్తిశ్రీ చనిపోవడంతో.. డెడ్‌బాడీని గోనె సంచిలో కట్టేసి సంజయ్‌నగర్ నుంచి బైక్‌పై ఇంద్రపాలెం బ్రిడ్జి వద్దకు వచ్చి ఉప్పుటేరులో పడవేసినట్లు చెప్పింది. ఉప్పుటేరులో డెడ్‌బాడీని వెతికేందుకు పోలీసులు ధర్మాడి సత్యం టీమ్ సాయం కోరారు. 15మంది టీమ్ ఆదివారం నుంచి ఉప్పుటేరులో గాలింపు చేపట్టగా.. సోమవారం మధ్యాహ్నం మృతదేహాన్ని బయటకు తీశారు. చిన్నారి దీప్తిశ్రీ ఇక లేదన్న భాదతో తండ్రితో పాటూ కుటుంబ సభ్యులు కన్నీళ్లు పెట్టుకున్నారు. స్కూల్‌కు వెళ్లొస్తానని చెప్పి వెళ్లిన పాప.. ఇలా చనిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.

## అక్రమ కేసులు పెట్టాలని చూస్తే ఖబడ్దార్

కడప: రాష్ట్రంలో తెదేపా నాయకులు, కార్యకర్తలను వైకాపా ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందామని.. ఎవరూ అధైర్య పడొద్దని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. అక్రమ కేసులతో తమ పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి, బద్వేలు నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల్లో పార్టీకి సేవ చేసిన వారినే ఎన్నుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు వచ్చి పోయే ఆయారాం.. గయారాంలకు ఇకపై స్వస్తి పలుకుదామని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరునెలలు దాటినా నిందితులెవరో తేల్చలేకపోయారని సీఎం జగను ఉద్దేశించి ఆయన విమర్శించారు. అణగదొక్కాలని చూస్తే ఇంకా పైకి లేస్తాం వైకాపా ఆరునెలల పాలనంతా కూల్చివేతలు, దౌర్జన్యాలు, తెదేపా నేతల పై కేసుల పెట్టి బెదిరించడంతోనే సరిపోయిందని చంద్రబాబు ఆక్షేపించారు. తమ నేతల ఆర్థిక మూలాలు దెబ్బతీయడానికి జగన్ ప్రణాళికలు రచిస్తున్నారని.. ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొనే ధైర్యం తమకు ఉందని చెప్పారు. ఇప్పటివరకు తమ పార్టీ నేతల పై 51 కేసులు నమోదు చేశారని వివరించారు. తెదేపాను అణగదొక్కాలని చూస్తే ఇంకా పైకి లేస్తామని చంద్రబాబు హెచ్చరించారు. తాము కూడా గత ఐదేళ్లలో కక్ష పూరితంగా వ్యవహరించి ఉంటే ఒక్క వైకాపా కార్యకర్త కూడా మిగిలేవాడు కాదని వ్యాఖ్యానించారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com